f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
22-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 233
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, శుక్రవారం, తిథి : సప్తమి మ.01.35 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, మ:03.34 వరకు, వర్జ్యం: మ.01.23-02.56 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.20 వరకు, రాహుకాలం: ఉ.10.38-12.08 వరకు



## కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది హతం..

ముఠా తగాదాల్లో సుఖ దునెకె అనే ఖలిస్థాన్ తీవ్రవాది హత్య

ఎన్ఐఏ విడుదల చేసిన జాబితాలో సుఖ దునెకె పేరు

తీవ్రవాది అర్షదీప్ డల్లాకు సుఖ్దూల్ అత్యంత సన్నిహితుడు

కెనడాలో మరింత ఉద్రిక్తంగా పరిస్థితులు

ఖలిస్థాన్ ఉగ్రవాది హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ పాత్రపై అనుమానాలు..

వివరాలు.. 5లో

### కెనడా వీసాలకు తాత్కాలిక బ్రేక్

కెనడాకు వీసా సేవలను నిలిపివేసిన కేంద్రం

భారత్.. కెనడా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు

తదుపరి నోటీసు వచ్చేంత వరకు వీసాల నిలిపివేత అమలు



### తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా

భారత విదేశాంగ శాఖ ధ్వజం

మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా జోక్యం..





# నారీ శక్తికి వందనం

మహిళా బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవ ఆమోదం

బిల్లుకు మద్దతుగా 215 ఓట్లు


చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు

మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది

దేశ మహిళా శక్తికి కొత్త శక్తిని ఇవ్వబోతోంది: ప్రధాని

మహిళా సభ్యుల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుంది: అర్జున్ రామ్ మేఘ్వాల్

వివరాలు.. 5లో



2

### గణతంత్ర వేడుకలకు బైడెన్!..

ఆహ్వానించిన ప్రధాని మోదీ

2015లో గణతంత్ర వేడుకలకు వచ్చిన ఒబామా



### రైల్వే కూలీగా రాహుల్ గాంధీ..!

రైల్వే కూలీ సమస్యలు తెలుసుకునే ప్రయత్నం

ఎర్రచొక్కా ధరించి వారితో కలిసి మూటలు మోసిన రాహుల్ గాంధీ

2



### చర్చించే ధైర్యం మాకుంది..!

చైనా సరిహద్దు వివాదంపై కేంద్ర మంత్రి

నాకు ధైర్యం ఉంది.. చర్చించేందుకు నేను సిద్ధం

రాజ్‌నాథ్ సింగ్

5

**మంచిమాట**

గౌరవము అనేది వయసుని బట్టి ఉండదు సంస్కారముని బట్టి ఉంటుంది తాటి చెట్టు ఎంత పెరిగినా దాని కింద ఎవరూ నిలబడరు.. మర్రిచెట్టు చిన్నగా ఉన్న దాని కిందే అందరూ నిలబడతారు

**శుభోదయం**

# ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు

పారదర్శకంగా డబుల్ ఇళ్ల పంపిణీ



### అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదే.. : మంత్రి కేటీఆర్

హైదరాబాద్‌లో 30వేళ ఇళ్ళ పంపిణీ పూర్తి

త్వరలోనే మరో 70వేల ఇళ్ళ పంపిణీ చేస్తాం

ఒక్కపైసా ఖర్చు లేకుండా ఇళ్ళ అప్పగింత

అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నాం

మళ్లీ ఆశీర్వదిస్తే మరిన్న కార్యక్రమాలు పూర్తి చేస్తాం

దుండిగల్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో కేటీఆర్

ఇల్లు నేనే కట్టిస్తా.. పెళ్లి నేనే చేస్తా.. ఆడబిడ్డకు మేనమామగా సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారు

మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):**

డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతున్నదని.. ఏ ఒక్కరికీ ఒక్క పైసా ఇవ్వవద్దని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అని పెద్దలు చెబుతుంటారు. సొంతంగా ఇల్లు కట్టాలన్నా.. ఇంట్లో ఆడబిడ్డ పెండ్లి చేయాలన్నా కష్టమని పాతకాలంలో ఈ సామెత చెప్పేవారు. కానీ ఇవాళ తెలంగాణలో అద్భుతమైన అనుభూతి కలుగుతోంది. ఇల్లు నేనే కట్టిస్తా.. పెళ్లి నేనే చేస్తా.. ఆడబిడ్డకు మేనమామగా సీఎం కేసీఆర్ అండగా ..మిగతా 2లో



### 35 మందితో కాంగ్రెస్ తొలి జాబితా!

ఈ నెలాఖరుకు విడుదల చేయాలని కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ నిర్ణయం

ఇద్దరు పోటీపడుతున్న చోట అక్టోబర్ తొలివారంలో ప్రకటన

టికెట్ రాని అభ్యర్థులకు నేరుగా కాంగ్రెస్ పెద్దలతో హామీలు

వచ్చే నెల రెండో వారానికల్లా మొత్తం అభ్యర్థుల ప్రకటన

వరుసగా మూడు సార్లు ఓడిన చోట్ల అభ్యర్థులను మార్చాలని సమావేశంలో అభిప్రాయం

35శాతం గెలుపు అవకాశమున్న పేర్లు షార్ట్ లిస్ట్‌లోకి..

ఖమ్మం జిల్లాలో టికెట్లపై పొంగులేటి విజ్ఞప్తులు

వచ్చే నెల రెండో వారానికల్లా పూర్తిస్థాయి జాబితాలు ప్రకటించేలా కసరత్తు

2



### రూపాయి లంచం లేకుండా డబుల్ బెడ్రూం

కాంగ్రెస్‌వి దొంగ డిక్లరేషన్లు.. నమ్మితే మోసపోవడమే

మంతి హరీశ్‌రావు

కాంగ్రెస్ వల్లే పేదలకు గూడు లేని దుస్థితి

సంగారెడ్డి జిల్లా కొల్లూరులో 4,800 మందికి ఇళ్ళ పంపిణీ

వివరాలు.. 2లో

## నాపై బురదజల్లే రాతలు

హామీల అమల్లో కేసీఆర్ విఫలం

ఎన్నికల సమయంలో కేసీఆర్‌కు ప్రజలు గుర్తొస్తారు

కాంగ్రెస్ హామీలు ఆచరణ సాధ్యం కావు

మీడియాతో మాజీమంత్రి, బిజెపి నేత ఈటల



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** తనకు ఎవరూ శత్రువులు లేరని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై కొంత మంది చెడు రాతలు రాస్తున్నారని, నిరాధారంగా అలా రాయడం ఎంతో బాధించిందని ఈటల అన్నారు. గత ఎన్నికల్లో అధికారం కోసం సీఎం కేసీఆర్ హామీలు గుప్పించారని, ఇప్పుడు హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కేసీఆర్‌కు ప్రజలు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఆ తర్వాత మర్చిపోయారని ఆయన విమర్శించారు. దళితుల సంక్షేమం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టామని చెప్పుకునే కేసీఆర్ ఆ పథకాన్ని పూర్తిగా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. రాష్ట్ర యువతను బీఆర్ఎస్ ప్రభుత్వం దారుణంగా ..మిగతా 2లో



### వచ్చే జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు

2024 జనవరి చివరి వారంలో పోలింగ్ ఈసీపీ స్పష్టం

2



### ఉమ్మడిగా వామపక్షాల పోటీ!

ఎంబీ భవన్‌లో జరిగిన భేటీలో సీపీఐ, సీపీఎం నేతల నిర్ణయం

బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇస్తున్న కేసీఆర్: తమ్మినేని

2

కాంగ్రెస్‌తో పొత్తు వద్దనుకోవడం లేదు: కూనంనేని

### ఓటరు నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు

కేంద్ర ఎన్నికల సంఘం

2


## సింగరేణి నియామకాలకు ఓకే

జూనియర్ అసిస్టెంట్ల నియామక ప్రక్రియకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

అయితే తుది తీర్పునకు లోబడి నియామకాలు ఉంటాయన్న ధర్మాసనం

సింగరేణి యాజమాన్యానికి హైకోర్టు ఊరట

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** సింగరేణి యాజమాన్యానికి హైకోర్టు ఊరటనిచ్చింది. గత సంవత్సరం నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పరీక్ష ఫలితాలను వెల్లడించి, నియామక ప్రక్రియ చేపట్టవచ్చని చెప్పింది. అభ్యర్థులను ఎంపిక చేయవచ్చని చెబుతూ.. తుది ఉత్తర్వుల మేరకే నియామకాలు ఉంటాయని స్పష్టం చేసింది. సింగరేణి వ్యాప్తంగా 177 జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పోస్టులను భర్తీ చేసేందుకు 2022లో సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చింది. దాదాపు 98,882 మంది ఈ పోస్టులకు ..మిగతా 2లో



# 35 మందితో కాంగ్రెస్ తొలి జాబితా!

న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం వేగంగా సన్నద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ.. ఈ నెలాఖరులోగా అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తొలి విడతలో బలమైన, ముఖ్యమైన అభ్యర్థులతో ఏకాభిప్రాయం ఉన్న 30-35 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయించినట్టు తెలిసింది. తొలి జాబితాలో పీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఉత్తమ్కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సీతక్క, పొదెం వీరయ్య, శ్రీధర్బాబు, జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ, జీవన్రెడ్డి, జి.వినోద్, షబ్బీర్అలీ, సంపత్కుమార్, వంశీచంద్రెడ్డి, గడ్డం ప్రసాద్కుమార్, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్రావు, ఫిరోజ్ఖాన్, ప్రేమ్సాగర్రావు, అంజన్కుమార్ యాదవ్, పద్మావతిరెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి, విజయరమణారావు, అడ్లూరి లక్ష్మణ్కుమార్, వంశీకృష్ణ తదితరులు పేర్లు ఉండొచ్చని భావిస్తున్నారు.

**అక్టోబర్ రెండో వారానికి పూర్తి జాబితా...**

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇప్పటికే హైదరాబాద్లో తొలి భేటీ జరిపిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ.. గురువారం ఢిల్లీలోని కాంగ్రెస్ వార్రూమ్లో రెండో భేటీ నిర్వహించింది. కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్రావ్ ఠాక్రే, రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, మధుయాష్కీ గౌడ్, ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు, ఇతర కార్యదర్శులు పాల్గొన్నారు. సుదీర్ఘంగా 8 గంటల పాటు జరిగిన ఈ భేటీలో 119 నియోజకవర్గాల నుంచి షార్ట్లిస్ట్ చేసిన 300 పేర్లపై చర్చించారు.

అందులో ఒకే అభ్యర్థి ఉన్న స్థానాలు 30-35 వరకు ఉండగా.. రెండేసి పేర్లున్న స్థానాలు 20-30, ముగ్గురి చొప్పున ఉన్నవి 30-35, నలుగురు, ఆపైన పోటీపడుతున్న స్థానాలు 10-15 వరకు ఉన్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇందులో ఒకే అభ్యర్థి ఉన్న జాబితాకు పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదం తీసుకుని.. ఈ నెలాఖరులోగా ప్రకటించాలని నిర్ణయించినట్టు సమాచారం. అక్టోబర్ తొలివారంలో రెండో జాబితా, రెండో వారంలో తుది జాబితా ప్రకటించాలని యోచనకు వచ్చినట్టు తెలిసింది. వరుసగా మూడుసార్లు ఓడిన నేతలకు టికెట్లు ఇవ్వకూడదని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైనట్టు తెలిసింది. ఇలాంటి నియోజకవర్గాలు 6 నుంచి 8 వరకు ఉన్నట్టు సమాచారం.

**సర్వేల ఆధారంగా..**

స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు తాము చేసిన సర్వేల నివేదికను అందజేసినట్టు తెలిసింది. ఇద్దరు, ముగ్గురు, అంతకన్నా ఎక్కువ మంది పోటీపడుతున్న స్థానాల్లో ఎవరెవరికి ఎంత శాతం గెలుపు అవకాశాలు ఉన్నాయ న్న వివరాలను అందజేసినట్టు సమాచారం.

దీనిని పరిగణనలోకి తీసుకున్న కమిటీ నేతలు.. అందులో నియోజకవర్గాల వారీగా 35 శాతానికిపైగా గెలుపు అవకాశాలున్న నేతల పేర్లను పరిగణనలోకి తీసుకుంటూ షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు తెలిసింది. మరోవైపు బీజేపీ నుంచి చేరికలు ఉంటాయన్న అంశం కూడా భేటీలో ప్రస్తావనకు వచ్చింది. అలా చేరే అవకాశమున్న స్థానాలకు అభ్యర్థుల ప్రకటనను వారం పాటు పెండింగ్లో పెట్టాలని అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది.

**టికెట్ దక్కని నేతలకు హామీలు!**

టికెట్ ఆశించి దక్కని నేతలకు వారి ప్రాధాన్యాన్ని బట్టి నేరుగా హైకమాండ్ పెద్దలతో పార్టీ, ప్రభుత్వ పదవులపై హామీలు ఇప్పించాలని స్క్రీనింగ్ కమిటీ భేటీలో నిర్ణయించినట్టు తెలిసింది. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ పదవులతోపాటు పార్టీలో ప్రాధాన్యం కల్పించే విషయాన్ని పార్టీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీలతో చెప్పించనున్నారని సమాచారం. కాగా, టికెట్ ఆశిస్తున్న కొందరు నేతలు ఢిల్లీకి వెళ్లి అక్కడే మకాం వేసి ముఖ్య నేతలను ప్రస న్నం చేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

**6 చోట్ల ప్రాధాన్యత కోరిన పొంగులేటి!**

స్క్రీనింగ్ కమిటీ భేటీ ముందు ఠాక్రే, రేవంత్, ఉత్తమ్, భట్టిలతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై తన అభి ప్రాయాలను నేతలకు పొంగు లేటి వివరించి నట్టు తెలిసింది. ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక నియోజ కవర్గాల్లో తన వర్గం నేతలకు అవకాశం ఇవ్వా లని ఆయన కోరినట్టు సమాచారం. తనతో పాటు పార్టీలో చేరిన తుడి మేఘారెడ్డికి వన పర్తిలో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతిపాదించి నట్టు తెలిసింది. సర్వేలతో పోల్చి చూసి ఖరారు చేస్తామని ఠాక్రే హామీ ఇచ్చినట్టు తెలిసింది.

## గణతంత్ర వేడుకలకు బైడెన్!..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జనవరిలో జరగబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ను ప్రధాని మోదీ ఆహ్వానించారు. ఈనెల రెండో వారంలో ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా బైడెన్తో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఆయనను రిపబ్లిక్డే వేడుకకు మోదీ ఆహ్వానించారని భారత్లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి వెల్లడించారు. అయితే, భారత్ ప్రతీ ఏడాది గణతంత్ర వేడుకలకు ప్రపంచ దేశాల నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా భారత్ ఆహ్వానాన్ని అంగీకరించి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇప్పుడు బైడెన్ కూడా మోదీ ఆహ్వానాన్ని అంగీకరిస్తే.. గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికా రెండో అధ్యక్షుడిగా బైడెన్ నిలుస్తారు.

## రైల్వే కూలీగా రాహుల్ గాంధీ..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ రైల్వే కూలీ అవతారం ఎత్తారు. ఎర్రచొక్కా ధరించి కొద్ది సేపు వారితో కలిసి మూటలు మోసారు. ఈ ఘటన ఢిల్లీలో జరిగింది. సమాజంలో విభిన్న వర్గాలు, వృత్తులవారి సాధకబాధకాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే లారీలో ప్రయాణించి డ్రైవర్ల కష్టాలు.. వరి నాట్లు వేసి రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్న రాహుల్ గాంధీ మరో అడుగు ముందుకేసి ఈసారి రైల్వే కూలీల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ రైల్వే కూలీగా మారిపోయారు. ఢిల్లీలోని ఆనంద్ విహారి రైల్వే స్టేషన్లో కూలీలతో రాహుల్ గాంధీ గురువారం ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సవాళ్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం రైల్వే కూలీల ట్రేడ్మార్క్ రెడ్ టీషర్ట్ ధరించారు. తలపై లగేజీ పెట్టుకుని కొంత దూరం మోశారు. రైల్వే కూలీల సమస్యలు కూడా వినాలని కొన్ని నెలల క్రితం అభ్యర్థించడంతో రాహుల్ గురువారం వారి దగ్గరకు వెళ్లారు. ఇదిలా వుండగా భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ విభిన్న వర్గాల సమస్యలను తెలుసుకున్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు విభిన్న వర్గాలను కలిసి మాట్లాడిన విషయం తెలిసిందే.

## వచ్చే జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 21 : పాకిస్థాన్లో సార్వత్రిక ఎన్నికలు వచ్చే ఏడాది జనవరి చివరి వారంలో జరగనున్నాయి. ఈ మేరకు పాక్ ఎలక్షన్ కమిషన్(ఈసీపీ) గురువారం ప్రకటించింది. నియోజకవర్గాల పునర్విభజనపై ఈసీపీ ఇప్పటికే కసరత్తు చేసింది. ఈ నెల 27న మొదటి లిస్టును విడుదల చేయనుంది. డీలిమిటేషన్ మొదటి లిస్టుపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత నవంబర్ 30న తుది జాబితాను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత దాదాపు 54 రోజులపాటు ఎన్నికల ప్రచారానికి సమయం కేటాయించారు. 2024 జనవరి చివరి వారంలో పోలింగ్ జరగనున్నట్లు ఈసీపీ స్పష్టం చేసింది. పాకిస్థాన్లో జాతీయ సభ ఆగష్టు 9న గడువుకు ముందే రద్దు చేయబడింది. డీలిమిటేషన్, జనగణన ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని షహబాజ్ నేతృత్వంలోని గత ప్రభుత్వం నిర్ణయించింది. అయితే.. ప్రభుత్వం రద్దు అయిన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కానీ సమయం దాటిపోతున్నందున డీలిమిటేషన్ ప్రక్రియకు గడువు కుదించాలని రాజకీయ పార్టీలు ఈసీపీపై ఒత్తిడి పెంచాయి. కానీ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం నాలుగు నెలలు పడుతుంది.


## ఓటరు నమోదుకు ఆధార్ తప్పని సరికాదు




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : ఓటరు నమోదుకు ఇకపై ఆధా ర్ కార్డు తప్పని సరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇందుకోసం ఫారం 6, 6బిలలో అవసరమైన మార్పులు చేస్తామని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇప్పటికే దాదాపు 66కోట్ల ఆధార్ కార్డులను ఎన్నికల కార్డుతో అనుసంధానం చేశామన్న ఎన్ని కల సంఘం.. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టోరల్స్ సవరణ రూల్స్ 2022 ప్రకారం ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని న్యాయమూర్తులు జెబి పార్డీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఓటరు జాబితాలను ఖరారు చేసే ప్రక్రియలో ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను అప్లోడ్ చేసినట్లు తెలియజేసింది. అంతేకాకుండా 2022 రూల్స్లోని రూల్ 26-బి ప్రకారం ఆధార్ నంబర్ను సమర్పించడం తప్పనిసరి కాదని.. 'ఫారమ్లలో స్పష్టమైన మార్పుల' గురించి పరిశీలిస్తున్నట్లు ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఎన్నికల ప్రయోజనం కోసం ఫారం-6 (కొత్త ఓటర్ల కోసం దరఖాస్తు ఫారం) మరియు ఫారం-6బి (ఆధార్ నంబర్ సమాచార లేఖ)లను సవరించాలని ఉఇని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ తెలంగాణ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్లో ఓటర్ల ఆధార్ నంబర్లను సేకరించాలని ఈసీ తన అధికారులను పట్టుబట్టిందని, రాష్ట్ర అధికారులు గ్రామం, బూత్ స్థాయి అధికారులు ఓటర్ల నుంచి ఆధార్ నంబర్ సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు.

## దసరాకు టికెట్లపై 10శాతం ఆర్టీసీ రాయితీ

### టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): దసరా సందర్భంగా సొంతూళ్లకు వెళ్లేందుకు ముందస్తు టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు సంస్థ ఎండీ సజ్జనార్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 29 మధ్య ప్రయాణానికి రానుపోనూ ఒకేసారి టికెట్లు బుకింగ్ చేసుకుంటే, తిరుగు ప్రయాణంపై 10 శాతం ఈ డిస్కౌంట్ కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ప్రయాణానికి ఈ నెల 30లోగా ముందస్తు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికులకే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. రిజర్వేషన్కు www. tsrtconline.in ను చూడాలన్నారు.

# ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటున్నారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్లో రెండో విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని కేటీఆర్ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్లో కట్టిన లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లలో 30 వేల ఇండ్ల పంపిణీ ఇవాల్టితో పూర్తవుతుందని అన్నారు. మిగిలిన 70 వేల డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా అత్యంత పారదర్శకంగా రాబోయే నెల, నెలన్నర కాలంలో పేదల చేతిలో పెడతామని తెలిపారు. దుండిగల్లోని 4వేల ఇండ్లు కట్టేందుకు ఒక్కో ఇంటికి రూ.10లక్షల చొప్పున ఖర్చయ్యింది. లక్ష ఇండ్లు హైదరాబాద్లో కడితే 9,718 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఒక్కో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టేందుకు ప్రభుత్వానికి అయిన ఖర్చు పది లక్షలు. కానీ లక్ష ఇండ్ల మొత్తానికి మార్కెట్ విలువ 50వేల నుంచి 60 వేల కోట్ల వరకు ఉన్నది. ఆ ఆస్తులను కేసీఆర్ ప్రభుత్వం పేదల చేతిలో పెడుతున్నది. ఒక్క రూపాయి లంచం చెల్లించాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా ఈ ఇండ్ల కేటాయింపులు చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా మొదటి విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని వివరించారు. జగద్గిరిగుట్ట డివిజన్ 126వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కౌసల్యకు మొదటి విడతలో డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చిందని.. అదే డివిజన్లోనే బీజేపీ నాయకురాలు సునీతకు కూడా మొదటి విడతలోనే ఇల్లు వచ్చిందని తెలిపారు. ఇవాళ దాదాపు 13,300 డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తున్నాం. ఇవాల్టితో హైదరాబాద్లో కట్టిన లక్ష ఇండ్లలో 30వేల ఇండ్ల పంపిణీ ఇవాళ పూర్తవుతుంది. మిగతావి కూడా రాబోయే నెల, నెలన్నర కాలంలో ఇదే పద్ధతిలో.. ఇంతే పారదర్శకంగా మీ చేతులో పెడతాం. అని మంత్రి కేటీఆర్ అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఏ ఒక్కరికీ ఒక్క పైసా ఇవ్వకండి అని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. కేసీఆర్ ఆలోచన మేరకు ఈ ఒక్క రోజు 8ప్రాంతాల్లో పంపిణీ చేసిన 13300 ఇండ్లలో దివ్యాంగులకు 470, దళితులకు 1,923.. గిరిజనులకు 655, మిగిలినవారికి 8652 పంపిణీ చేశామని తెలిపారు. ఇవాళ వచ్చేటప్పుడు పేపర్లో ఒక వార్త చూసిన. అర్హులేమో పెద్ద సంఖ్యలో ఉన్నరు. ఇస్తున్నవి సరిపోతలేవని అంటున్నరు. మీ అందర్నీ ఒక్కటే ఆలోచించమని చెబుతున్న. ఈ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేండ్లు అయ్యింది. ఈ ప్రభుత్వం వచ్చినంక నీళ్ల వసతి బాగు చేసుకున్నం. రోడ్లు బాగు చేసుకున్నం. కరెంటు బాగు చేసుకున్నం. శాంతిభద్రతలను పటిష్టం చేసుకుని.. పెట్టుబడులను ఆకర్షిస్తూ దేశంలో నంబర్వన్ స్థానానికి వచ్చినం. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనలో నంబర్వన్ స్థానంలో ఉన్నాం. హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్నం. కొత్త లింక్ రోడ్లు వేసుకుంటున్నం.. బ్రహ్మాండమైన నాలాలు ఏర్పాటు చేసుకుంటున్నం. ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటున్నం. లక్ష డబుల్ బెడ్రూంల కోసం దాదాపు 9,718 కోట్లు ఖర్చు పెట్టినం. మా మీద విమర్శలు చేసే నాయకులను అడుగుతున్న. భారతదేశంలో ఇంకో 27 రాష్ట్రాలు ఉన్నాయి కదా ఎక్కడైనా ఒక్క రాష్ట్రంలో ఇంత అద్భుతమైన డబుల్ బెడ్రూం ఇండ్లు చూపిస్తారా అని మంత్రి కేటీఆర్ సవాలు విసిరారు. ఎక్కడైనా 560 చదరపు అడుగుల్లో రెండు పడక గదులు, రెండు బాత్రూంలు, ఒక హాలు, ఒక కిచెన్తో కూడిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ కానీ, బీజేపీలో కానీ ఎక్కడైనా ఉన్నదా? అని ప్రశ్నించారు. భారతదేశంలో ఏ నగరంలో కూడా ఇంత పెద్ద ఎత్తున బస్తీల రూపురేఖలు మార్చిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మన జీవన ప్రమాణాలు బాగుపడుతున్నాయని.. కేసీఆర్ నాయకత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాదేనని తెలిపారు. తప్పకుండా భవిష్యత్తులో వారందరికీ ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఒకేసారి అందరికీ ఇవ్వాలని మాకు కూడా ఉన్నది. కానీ ఇన్ని కార్యక్రమాలు, మధ్యలో రెండేండ్లు కరోనాలాంటి సంక్షోభం. దానివల్ల ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతిన్నది. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులకు రెండుసార్లు రుణమాఫీ చేసుకున్నం. రైతుబంధు కింద 73వేల కోట్లు రైతుల ఖాతాలో వేస్తున్నాం. దళితబంధు వంటి విప్లవాత్మక పథకం తెచ్చి దళితోద్ధరణలో భారతదేశానికే ఆదర్శంగా నిలిచాం. పారిశ్రామికీకరణ, కొత్త పరిశ్రమలు ఆకర్షించడంలోనూ ముందున్నాం. దుండిగల్కు కూడా కొత్త పరిశ్రమను తీసుకురాబోతున్నాం. ఈ ప్రాంతం రూపురేఖలు తప్పకుండా మారుస్తాం. అని మంత్రి కేటీఆర్ చెప్పారు.వాళ నగర వ్యాప్తంగా 9 ప్రాంతాల్లో మేయర్ ఆధ్వర్యంలో మంత్రులు రెండో విడతగా 13,300 ఇళ్లను పంపిణీ చేస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 500, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి 300, సనత్ నగర్ నియోజకవర్గానికి 500, కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన 500 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. దుండిగల్కు త్వరలోనే కొత్త పరిశ్రమ రాబోతోందని కేటీఆర్ తెలిపారు. పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.



## రూపాయి లంచం లేకుండా డబుల్ బెడ్రూం

సంగారెడ్డి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ ప్రకటించినవన్నీ దొంగ డిక్లరేషన్లేనని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్రావు విమర్శించారు. వాటిని నమ్మితే ప్రజలు నిలువునా మోసపోతారన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు టౌన్షిప్లో జీహెచ్ఎంసీ నిర్మించిన డబుల్ బెడ్రూం గృహాలను గురువారం 4,800 మంది లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హరీశ్రావు మాట్లాడుతూ కేసీఆర్ కిట్టు.. న్యూట్రీషియన్ కిట్టు.. ఎన్సీడీ కిట్టు.. ఇలా బీఆర్ఎస్ సర్కారు లబ్ధిదారులకు కిట్లు పంపిణీ చేస్తుంటే.. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ నేతలు తిట్లకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్లో జరిగిన అభివృద్ధిని చూసి సినీ నటుడు రజనీకాంత్ మెచ్చుకున్నప్పటికీ., ఇక్కడ ఉన్న ప్రతిపక్ష పార్టీలకు చెందిన గజనీగాళ్లకు మా త్రం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఐటీ ఎగుమతుల్లో హైదరాబాద్ బెంగళూరును మించి పోయిందనీ, ఇప్పుడు ఈ రంగంలో దేశంలోనే హైదరాబాద్ నం.1 స్థానంలో నిలుస్తోందన్నారు.

**ఇచ్చే రూ.60 వేలల్లోనూ లంచాలు తీసుకునేవారు..**

కాంగ్రెస్ హయాంలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే రూ.60 వేలల్లోనూ ఆ పార్టీ నేతలు లంచాలు అడిగే వారని హరీశ్రావు ఆరోపించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎలాంటి లంచాలు లేకుండా ఇంటిని కేటాయిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా నదీ జలాల్లో 90 టీఎంసీల నీటి వాటా మనకే దక్కిందని, పాలమూరు ఎత్తిపోతల పథకానికి కూడా అనుమతి తెచ్చుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్రెడ్డి, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాశ్గౌడ్, మాగంటి గోపీ నాథ్, సంగారెడ్డి కలెక్టర్ డాక్టర్ శరత్ పాల్గొన్నారు.

## నాపై బురదజల్లే రాతలు

(మొదటిపేజీ తరువాయి)

మోసం చేసిందని ఈటెల అన్నారు. యువతను మభ్యపెట్టేలా నిరుద్యోగ భృతి ప్రకటించిందని, ఇప్పుడు భృతి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వైన్స్ టెండర్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యాపారస్తుల జేబులు గుల్ల చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హా మీ అమలు చేయడం లేదని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇచ్చిన హా మీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ విఫలమయ్యారని మండిపడ్డారు. 57ఏళ్లకే పెన్షన్లు, వితంతు పెన్షన్లు కూడా ఇస్తానని చెప్పారని, కానీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. డబ్బు లేకనే ఈ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రం దివాళా తీసిందని కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలవుతాయా లేదా ఆలోచించుకోవాలన్నారు. గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవం తనకు ఉందని ఈటల అన్నారు. ఆ అనుభవంతో చెబుతున్నానని కాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లు ఆ పథకాలు ప్రకటించొద్దంటూ హితవు పలికారు. ఏ మహిళలకు రెండు వేల రూపాయలు ఇస్తారో, ఎంత మందికి ఇస్తారో కాంగ్రెస్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హా మీలను ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేయాలన్నారు. కర్ణాటకలో ఎన్నికలల్లో గెలిచేందుకు గ్యారెంటీ పథకాలు హా మీలు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేశాక చేతులెత్తేశారని విమర్శించారు. రాష్ట్రంలో వచ్చే ఆదాయంపై బీజేపీకి మంచి అవగాహన ఉందన్నారు. అణగారిన వర్గాలకు ఎలా సంక్షేమ పథకాలు అమలు చేయాలో బీజేపీ అధిష్ఠానం అధ్యయనం చేసిన తర్వాత పథకాలు ప్రకటిస్తామని ఈటల రాజేంద్ర అన్నారు. అత్యుత్తమ పథకాలతో అతి త్వరలోనే మంచి మేనిఫెస్టోను ప్రకటిస్తామని చెప్పారు. జాతీయ నాయకత్వంతో మాట్లాడు తున్నామని ప్రజలకు మంచి చేసే పథకాలు ప్రకటిస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న లీడర్ నేనేనని, రాష్ట్రంలో గుర్తుపట్టని వారు ఎవరూ లేరని అన్నారు. హుజూరాబాద్ ఉపఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు యత్నించిందన్నారు. తనను ఓడించేందుకు కేసీఆర్ ప్రయత్నం చేశారని రూ. 600 కోట్లు ఖర్చు చేశారని, కానీ ప్రజలు తనవైపు నిలబడ్డారని, గెలిపించారన్నారు. హుజూరాబాద్ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తానని కొంతమంది భావిస్తున్నారని, అలాంటిది ఏ మీ లేదన్నారు. రైతు బంధు పథకం చిన్న రైతులకు అమలు చేయాలని తాను మంత్రిగా ఉన్నప్పుడే చెప్పినట్లు తెలిపారు. లాబీయింగ్తోనే కొంతమంది బతుకుతుంటారని ఈటల రాజేందర్ విమర్శలు చేశారు.

## సింగరేణి నియామకాలకు ఓకే

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకున్నారు. 2022, సెప్టెంబర్ 4న రాష్ట్రంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంతో పాటు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, హైదరాబాద్లో నిర్వహించిన పరీక్షకు 79, 898 మంది హాజరయ్యారు. ఆ తర్వాత సింగరేణి యాజమాన్యం 'కీ'ని విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో పరీక్ష సందర్భంగా మాస్ కాపీయింగ్, ఇతర అవ కతవకలు జరిగాయంటూ రామగుండంకు చెందిన అభిలాష్ సహా పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పరీక్షను రద్దు చేశారు. నిర్వహణలో పలు అవకతవకల కారణంగా పరీక్షను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని, నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ పరీక్షను మళ్లీ నిర్వహించాలని తేల్చిచెప్పారు. కాగా, ఈ తీర్పును సవాల్ చేస్తూ పరీక్ష రాసిన పలువురు అభ్యర్థులు ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. ఈ అప్పీల్పై జస్టిస్ అభినంద్కుమార్ షావిలీ, జస్టిస్ జె.అనిల్కుమార్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సింగరేణి తరఫున స్పెషల్ జీపీ ఎ.సంజీవ్కుమార్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. నియామక ప్రక్రియకు అనుమతించింది. తుది ఉత్తర్వుల మేరకే నియామకాలు ఉంటాయని చెబుతూ విచారణను వాయిదా వేసింది. కాగా, కోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్.బలరామ్ తెలిపారు. త్వరలోనే నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు.

## ఉమ్మడిగా వామపక్షాల పోటీ!

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించాయి. ఏయే స్థానాల్లో ఎవరెవరు పోటీ చేయాలనే అంశాన్ని తేల్చేందుకు వచ్చే నెల ఒకటో తేదీన సమావేశాన్ని నిర్వహించనున్నట్టు సీపీఐ, సీపీఎం ప్రకటించాయి. గురువారం హైదరాబాద్లోని ఎంబీ భవన్లో సీపీఐ, సీపీఎం రాష్ట్ర నేతల ఉమ్మడి సమావేశం జరిగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, హేమంత్ కుమార్ తదితరులు ఈ భేటీలో పాల్గన్నారు. అనంతరం తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు సమావేశం వివరాలను మీడియాకు వెల్లడించారు.

**బీజేపీకి సహకరించేలా సీఎం కేసీఆర్ ఆలోచనలు: తమ్మినేని వీరభద్రం**

కేంద్రంలో బీజేపీకి సహకరించే విధంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆలోచనలు ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. కేసీఆర్ ఇండియా కూటమిలో చేరకుండా పరోక్షంగా బీజేపీకి మద్దతుగా కొత్త ఫ్రంట్ తెరిచారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలు బీజేపీ ఓటమి కోసమే పనిచేస్తాయని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసే పోటీ చేస్తాయని, ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మజ్లిస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా పోటీచేస్తూ.. బీజేపీ వ్యతిరేక ఓట్లను చీలుస్తోందని ఆరోపించారు. మహిళలను ఉద్ధరించే ఉద్దేశం మోదీ ప్రభుత్వానికి లేదని, ఎన్నికల్లో లబ్ధి కోసమే బిల్లు తెచ్చారని విమర్శించారు.

**కాంగ్రెస్తో పొత్తు అంశం చర్చకు రాలేదు: కూనంనేని**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తు అంశంపై చర్చించలేదని, అయితే ఆ పార్టీతో పొత్తు వద్దనే ఆలోచన తమకు లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసే పోటీ చేస్తాయని.. సీట్ల పంపకంపై త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. మజ్లిస్తో కేసీఆర్కు మొదటి నుంచీ సఖ్యత ఉందని.. సమైక్యతా దినోత్సవమంటే ఏమిటో మజ్లిస్, కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేయడంలో బీజేపీ ఆరితేరిందన్నారు. రాజ్యాంగ పీఠిక నుంచి సామ్యవాదం, లౌకికవాదం పదాలను తొలగించడం ఏమిటని నిలదీశారు. దేశాన్ని హిందూరాజ్యంగా మార్చే కుట్ర ఇది అని మండిపడ్డారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ : కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన బోడబోయిన ఐలయ్యకు రూ. 1, 20, 000, నిమ్మ రాజిరెడ్డికి రూ. 60 వేలు, చెప్యాల జ్యోతికి రూ. 20 వేలు, గడ్డం పూజకు రూ.15 వేలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను రైతుబంధు మండల కో ఆర్డినేటర్ దుర్గయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదకుటుంబాలచెందిన వారు రోగాల బారిన పడి అత్యధిక ఖర్చులు మోయలేని వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపుతుందన్నారు. అనారోగ్యానికి గురైనప్పటికి అధిక ఖర్చలు మోయలేని సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణలో పండుగలు జరుపుకోవాలని సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఒకటవ తేదీ నాడు జరుపుకుంటామని ముస్లింల ప్రతినిధులు ఒప్పుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శాంతి సౌభ్రాతృత్వం సామరస్యానికిసూచకంగా అన్ని మతాల వారు కలిసి ఐక్యంగా పండుగలు జరుపుకోవడం సిద్దిపేట గొప్పతన్నమన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలు జరుపుకోవడం మంచి సంస్కృతి అన్నారు. పోలీస్ శాఖ వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, ఏదైనా సమాచారం ఉంటే డయల్100కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తంజీమ్ ప్రెసిడెంట్ నయ్యర్ పటేల్, వహీద్ ఖాన్, షాహిద్ ఖాన్, సర్వర్, గౌస్ మొయినొద్దీన్, సమీరుద్దీన్, కరీమ్, కౌన్సిలర్లు వజీర్, మోయిజ్, అత్తర్ పటేల్, హర్షద్ పాల్గొన్నారు.

## ధన్యజీవి బల్ల సాయికుమార్

- చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరం
- సాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



భద్రాచలం, సెప్టెంబర్ 21. ( మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ అందరి తో మమేకమై జీవించడం కొందరికే సాధ్యమని, అలాంటి ధన్యజీవి బల్ల సాయికుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష అన్నారు. సాయి సంస్మరణ సభ గురువారం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి అకోజ్ సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాష మాట్లాడుతూ చిన్న వయసులోనే సాయి మన నుండి దూరం కావడం బాధాకరమని. కానీ పుట్టిన వారు మరణించక తప్పదని చెప్పారు. సాయి లాంటి సంఘజీవి మరణించినప్పటికీ చిరకాలం ప్రజల గుండెల్లో చిరంజీవిగా మిగిలిపోతారని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే కమ్యూనిస్టు భావాజాలానికి ఆకర్షితుడైన సాయి విద్యార్థి దశ నుండి పోరాటాల్లో పాలుపంచుకున్నారని చెప్పారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు ఏఐవైఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజన సమస్యల పరిష్కారం దిశగా అనేక పోరాటాలు రూపొందించారని చెప్పారు. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన యువజనులను ఏకం చేసి ముందుకు నడిపించారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శిగా, డివిజన్ కార్యదర్శిగా కార్మిక రంగ సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ విధానాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారని తెలిపారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం సాయి సాగించిన పోరాటం చిరస్మరణీయమని గుర్తు చేశారు. తమ ఇంట్లో ఓ సభ్యుడిగా ఉండేవాడని సాయి మరణ వార్త తెలుసుకున్న మా కుటుంబమంతా బోరున వెలిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి కుటుంబానికి సిపిఐ అండదండగా ఉంటుందని భరోసా కల్పించారు. సాయికుమార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు ఎస్వీఎస్ నాయుడు, నరాటి ప్రసాద్, ముప్వా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో కన్ఫ్యూజన్

- రెండుగా చీలిన 'హస్తం'
- కాంగ్రెస్ అభ్యర్థిపై అయోమయం
- పోటీలో ఉండేది తానేనంటున్న పొన్నం
- నాకే టికెట్ అంటున్న అల్గిరెడ్డి
- సందిగ్ధంలో కార్యకర్తలు

హుస్నాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): కర్ణాటకలో గెలుపు జోష్. తుక్కుగూడ విజయభేరి సభతో దూకుడుగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్‌కు అంతర్గత విభేదాలు వెనక్కి లాగుతున్నాయి. ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికలు రూపొందిస్తుంటే నియోజకవర్గ స్థాయిలో మాత్రం నేతల కుమ్ములాటలు పార్టీ అగ్రనేతలకు చికాకు పుట్టిస్తున్నాయి. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తేలకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఇక్కడ అధికార బీఆర్ఎస్ ఇప్పటికే తన అభ్యర్థిని ఖరారు చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతున్నది. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు కలిసి ప్రచారం కొనసాగించినప్పటికి ఇటీవల నిర్వహించిన ప్రచారంలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. దీంతో కార్యకర్తలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడనున్న నేపథ్యంలో ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విధితమే. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాను కూడా త్వరలోను పప్రకటించనున్నారు. కాంగ్రెస్ తొలి జాబితాను ప్రకటించబోతున్నప్పటికి హుస్నాబాద్ స్థానాన్ని సస్పెన్స్‌లో పెట్టినట్లు సమాచారం. ఇటీవల అంతర్గత విభేధాలతో పొన్నం వర్గం, అల్గిరెడ్డి వర్గం నాయకులు కొట్లాడుకున్న తర్వాత కాంగ్రెస్ నాయకులెవరూ మళ్లీ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదు.



### పొన్నంకే మొగ్గు...



గత కొన్ని నెలల నుండి పొన్నం ప్రభాకర్ ఎంపీగానే పోటీ చేస్తారని జరిగిన ప్రచారానికి ఆయన స్వస్తి పలికారు. ఇటీవల హుస్నాబాద్ కేంద్రానికి తన మకాం మార్చుకోని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇక్కడే కుటుంబ సమేతంగా నివాసముంటూ అన్ని కార్యక్రమాలు ఇక్కడి నుండే చేపడుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం పొన్నం మొదలుపెట్టారు. పార్లమెంట్ పరిధిలో రెండు బీసీ స్థానాలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని రాహుల్ గాంధీ చెప్పడంతో కొంత లాభం మాత్రం పొన్నంకే జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో అగ్రనేత, బీసీ నాయకుడు అవ్వడంతో ఈ సారి పొన్నంకే టికెట్ వచ్చే అవకాశాలు ఎక్కువఉన్నాయని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.




### అల్గిరెడ్డి విస్తృత పర్యటనలు...



పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి ఇప్పటికే సుమారు 80 గ్రామాలు మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ప్రజలకు వివరించారు. మొన్న నిర్వహించిన విజయభేరి సభకు సైతం ప్రవీణ్‌రెడ్డి వర్గం, పొన్నం వర్గం వేర్వేరుగానే జనసమీకరణతో విజయభేరికి తరలివెళ్లడంతో కార్యకర్తలు ఎవరి వెంట వెళ్లాలని అయోమయంలో పడ్డారు. ఇరు వర్గాలు కలిసి కొన్ని రోజులైతే ప్రచారం చేసారు. అంతర్గత విభేధాలు ఏర్పడినప్పటి నుండి ఏ నేత ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడంలేదు. టికెట్ ఏవరికి వస్తదో అభ్యర్థిగా ఏవరిని ప్రకటిస్తారో ఇరు వర్గాలు కలిసి పని చేస్తారా లేదో వేచి చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## పోస్టింగ్ ఎక్కడో.. డ్యూటీ హుస్నాబాద్‌లో

- రోగులకు గ్లూకోజ్ పెడుతున్న స్వీపర్లు
- బయోమెట్రిక్, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్



హుస్నాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): పోస్టింగ్ ఎక్కడోకానీ డ్యూటీ మాత్రం హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చేస్తున్నాడని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల నుండి డా.శివకుమార్ పోస్టింగ్ ఎక్కడో తెలియదు కానీ ఇక్కడి పోస్టింగ్ ఉన్న డాక్టర్లు అతనికి జీతం ఇచ్చి మరీ హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో పని చేపిస్తున్నారని ఆయన విమర్శించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడంతో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో అసౌకర్యాలు నెలకొన్నాయి అన్నారు. సర్కార్ వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్యులు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సొంత జిల్లాలోనే ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు అన్నారు. ఓపిలో ఒక్కరే డాక్టర్ చూడటం రోగులు లైన్ కట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రోగులకు కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయరా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజావాణిలో ప్రభుత్వాసుపత్రి అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ డిసిహెచ్ అధికారి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. జ్వరమొచ్చి ఆసుపత్రికి వస్తే రక్త, మూత్ర పరీక్షల చేస్తే రిపోర్టుల కోసం రెండు, మూడు రోజులు వేచి చూడాల్సి పరిస్థితి ఉందన్నారు. రిపోర్టులు వచ్చే వరకు రెండు, మూడు రోజులు పడితే రోగికి ఏమి వైద్యం అందించాలో, వచ్చింది ఏమి రోగమో తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. త్వరితగతిన రిపోర్టులు వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో వెంటనే బయోమెట్రిక్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అధికారులు అలసత్వం వీడకపోయిన సూపరింటెండెంట్ తీరు మారకపోయినా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సెప్టెంబర్ 28 నుండి సమ్మెకు పిలుపు



కొండపాక, సెప్టెంబర్ 21, మనం న్యూస్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు వాటిని వెంటనే అమలు చేయాని డిమాడ్ చేస్తూ గురువారం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్ అదించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డి జూలై 15వ తేదీన చెప్పిన మాటలు రాష్ట్ర నాయకత్వంలో ఇచ్చిన హామీలు నేటికీ అమలుకాకపోవడం శోచనీయమన్నారు. పెండింగ్ బిల్లులు మూడు నాలుగు నెలల నుండి ఇవ్వకపోవడంతో కార్మికులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఇబ్బదులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు రూ. 3 వేలు ఇస్తామని ప్రకటించి నేటికీ మూడు నెలలు కావస్తున్నా అమలు కాకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. బిలుల్లను కార్మికుల ఖాతాలో రూ. 3 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెట్టాలని చెప్పడం తప్ప దానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండ అధ్యక్ష కార్యదర్శి బాల్‌నర్సయ్య, నీలాఢ్డి, నాయకులు గజ్వేల్ లక్ష్మి, కొమ్ము పద్మ, గిరిజ, జి. కృష్ణ, కవిత, మల్లవ్వ, యాదవ్వ, నాగలక్ష్మి, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి

- బొప్పాపూర్-ఆకారం రోడ్డుకు రూ.1.20 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన బీజేపి నాయకులు



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తుకు నోచుకోని రోడ్లను గెలిచిన రెండేండ్లలోనే రోడ్లకు మహర్దశ వచ్చిందని బీజేపి నాయకులు అన్నారు. గురువారం రోజున భూంపల్లి అక్బర్‌పేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బీజేపి నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో రెండుసార్లు ఎంపిగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి ఏనాడు కూడా దుబ్బాక అభివృద్ధిపై దృష్టి సారించలేదని, నేడు ఎమ్మెల్యే దుబ్బాక నియోజకవర్గ రోడ్ల గురించి అసెంబ్లీలో గళమెత్తి నిధులు మంజూరు చేయించి రోడ్లను బాగు చేయిస్తుంటే తానే చేసానని గొప్పలు చెప్పుకోడం సిగ్గుచేటన్నారు. కొంతమంది పనిగట్టుకొని ఎమ్మెల్యే చేసిన పనులను ఎంపి చేస్తున్నట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, బొప్పాపూర్ నుండి ఆకారానికి రూ.1.20 కోట్లతో బిటి రోడ్డును ఎమ్మెల్యే మంజూరు చేస్తే ఎంపి మంజూరు చేయించాడని పాలాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. ఇన్నేళ్లుగా దుబ్బాకఅభివృద్ధిపై దృష్టి సారించని వ్యక్తి నేడు ఎదో తానే చేస్తున్నట్టుగా ప్జలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, నియోజకవర్గ అభివృద్ధి ఎవరు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు.ఎమ్మెల్యే తన సొంత నిధులతో రోడ్ల మరమ్మత్తు చేపడుతున్నాడన్నారు. ఎన్నో ఏండ్లు అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగని దుబ్బాక నియోజకవర్గంలో గెలిచిన రెండున్నరేండ్లలోనే దుబ్బాక నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలు మానుకోవాని, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పనిగట్టుకొని వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, ఇది సమంజసం కాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కావాలే తప్ప చేస్తున్న పనులకు ఆటంకాలు కలిగించవద్దన్నారు. ఎవరెన్ని ఆటంకాలు కలిగించినా అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే రాజీపడబోరన్నారు. మరోమారు రానున్న ఎన్నికల్లో రఘునందన్‌రావు గెలవడం తథ్యమని, దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరచడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ మాధవనేని భాను ప్రసాద్, బూత్ అధ్యక్షులు పర్స శ్రీను, నాయకులు అరిగె ఆంజనేయులు, రాగుల నారా గౌడ్, అంజా గౌడ్, గవ్వల చంద్రయ్య, శ్రీనివాస్, పర్స భూషణం, రాగుల బాలనర్సాగౌడ్, పర్శరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- జర్నలిస్టుల పక్షపాతి సీఎం కేసీఆర్
- ఎంపీపీ కొక్కుల కీర్తి



కోహెడ, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా ర్పాటైన ప్రెస్‌క్లబ్-కోహెడ (రి.నెం.640/2019) సభ్యులు ఎంపీపీ కీర్తిని కలిసి శాలువతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి ప్రెస్‌క్లబ్-కోహెడ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆనంతరం ప్రెస్‌క్లబ్-కోహెడ అధ్యక్షుడు తలారి అశోక్‌ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ ప్రతి రోజు నిర్విరామంగా ఎండనక, వాననక కష్టపడుతూ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందున్నారని ఆమె తెలిపారు. ఒకరిని మించి ఒకరు పోటీ పడి వార్తలను సేకరించడంలో, సేకరించిన వార్తలను తమదైన శైలిలో ప్రచురించడంలో జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని మర్చిపోతున్నారని అన్నారు. జర్నలిస్టులు తమ కుటుంబాన్ని పరిరక్షించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల పక్షపాతి అన్నారు. జర్నలిస్టులందరూ ఐకమత్యంగా ఉండి క్లబ్ అభివృద్ధికి తోడ్పడలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మంద రమేశ్, పొన్నాల సంజీవ్, సహాయ కార్యదర్శి పొన్నాల రవీందర్, మీడియా కన్వీనర్ వేల్పుల శామ్యూల్, కార్యవర్గ సభ్యుడు చిట్యాల శ్రీకాంత్, తదితరులున్నారు.

## జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాములాంటిది

- ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు



కోహెడ, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాములాంటిదని సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్‌క్లబ్-కోహెడ (రి.నెం.640/2019) సభ్యులు ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు శాలువతో సత్కరించారు.ఆనంతరం ప్రెస్‌క్లబ్ కోహెడ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటారని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోహెడ అధ్యక్షుడు త లారి అశోక్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మంద రమేశ్, పొన్నాల సంజీవ్, వెల్పుల సంపత్, పలుమారు సంతోష్, సహయ కార్యదర్శి పొన్నాల రవీందర్, మీడియా కన్వీనర్ వెల్పుల శ్యాముల్, తదితరులున్నారు.

# ప్రభుత్వం స్పందించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల, ఎంపీల భరతం పడతాం

- ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కావాలా ?
- నిరుపేద విద్యార్థులు ఉండే కాకతీయ యూనివర్సిటీ కావాలా ?
- కాకతీయ యూనివర్సిటీ వీసీ ని వెంటనే తొలగించాలి
- ఎమ్మెల్సీ పల్లా దిష్టిబొమ్మ దహనానికి యత్నం

జనగామ, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి : కాకతీయ యూనివర్సిటీలోని పీహెచ్‌డి కేటగిరి 2 లో జరుగుతున్నటువంటి అవినీతిని అక్రమాలపై ప్రభుత్వం స్పందించకపోతే స్థానికంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యే







లు, ఎంపీల భరతం పడతామని ఏబీవీపి శాఖ హెచ్చరించింది. ప్రశ్నించిన విద్యార్థులను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని జనగామ చౌరస్తాలో ఏబీవీపి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. పోలీసుల రంగప్రవేశంతో దిష్టిబొమ్మ దహనం విఫలయత్నం అయింది. అనంతరం ఉమ్మడి జిల్లా విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో గత 15 రోజులుగా కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డి కేటగిరి 2 లో అవినీతి అక్రమాలు జరిగినాయి అని చెప్పి ప్రశ్నించినటువంటి విద్యార్థులని టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకపోయి పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని విద్యార్థుల పైన దాడి చేయడానికి నిరసిస్తూ విసి రిజిస్ట్రర్ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మేల్కోవాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ రిజిస్టర్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని



పల్లా రాజేశ్వర్ రెడ్డి స్నేహితుడైనటువంటి వీసీ రమేష్ 10 సంవత్సరాల అనుభవం లేకుండా వీసీ కావడం అతని స్నేహితుడు అయిన పళ్ళ రాజశేఖర్ రెడ్డి ప్రధాన కారణం కాబట్టి అర్హత లేని వీసీ లను నియమాకం చేయడం వల్ల ఈరోజు యూనివర్సిటీలు మొత్తం భ్రష్టు పట్టిపోయి ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీ లాగా అనురాగ్ యూనివర్సిటీగా మార్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇందుకుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నంలో పోలీస్ లతో తొప్పులాట జరిగింది అని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించకపోతే వారి భరతం కూడా పడతామని విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ఏబీవీపి హెచ్చరింస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హతిక్ సాయి, పగిడిపల్లి కార్తీక్, పెండ్లి అరవింద్, నవీన్, ఆవుల మనోజ్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను డిమాండ్

వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని గురువారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు గ్రామాల్లో చిన్నపిల్లలకు విద్యా, బుద్ధులు నేర్పుతూ వారి ఆలనా పాలన చూస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని ప్రజలలో తీసుకెళ్తూ వాటిని అమలు చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా గత 48 సంవత్సరాల నుంచి గ్రామాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో చేదోడు, వాదోడుగా ఉంటూ సేవలు చేస్తున్నారని అన్నారు. అంగన్వాడీల సమస్యల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, వీరికి కనీస వేతన చట్టం ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంతే కాకుండా, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వీరికి పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో చర్చలు జరిపి వీరి సమస్యలపై సానుకూల స్పందన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వీరి సమస్యల్ని పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధతం చేస్తామని అన్నారు. అంగన్వాడీలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వీ



రు చేసే సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు అంగన్వాడీలు వారి కుటుంబాలు చాలీ, చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అందుకనే వీరికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన అంగన్వాడి ఉద్యోగులను సూపర్వైజర్లుగా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటి మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరుప శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుండమల్ల ప్రసాదు అంగన్వాడి నాయకులు మీనా కుమారి. అరుణ కుమారి, బి నాగవీర వెంకట కష్ణకుమారి, సడాలు, భిక్షావతి, సరిత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదు

- రుణమాఫీకి సంబంధించిన సమావేశంలో బ్యాంకు వ్యవసాయ అధికారులకు సూచన
- జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



జనగామ, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి : రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ బ్యాంకు అధికారులు చొరవ తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. జనగామ కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీల సమావేశంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రైతు రుణమాఫీ పొందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారి వారి ఖాతాలో రుణమాఫీ పడే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా కొద్ది మంది రైతులకు అకౌంట్లో డబ్బులు పడట్లేదు అని ఇబ్బంది పడుతున్నారని, వారియొక్క సందేహాలను రైతులు ఆయా క్లస్టర్ ఏఈఓ వద్దకు వెళ్లి నివత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు రుణం తీసుకున్న బ్యాంకులో రైతులకు అకౌంట్ నంబర్ ఉండి ఉంటే, ఆ అకౌంట్లో డబ్బులు జమచేయబడుతాయి అని, అకౌంట్ క్లోజ్ అయినా, మారిపోయినా, ప్రభుత్వమే ఆ రైతులకు ఉన్న ఇతర అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు జమచేస్తుందని, ఒకవేళ రుణ మాఫీ అయిన రైతు చనిపోతే, వారి అసలైన వారసులు బ్యాంక్ మేనేజర్ ను కలిసి సంబందిత పత్రాలు సమర్పించవలెనని తెలియజేసినారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, బ్యాంక్ అధికారులు, ఎల్‌డిఎం శ్రీధర్ ఉన్నారు.

# సిపిఎం పార్టీపై ఆరోపణలు చేయటం సరైంది కాదు

- సిపిఎం జిల్లాకమిటి సభ్యులు గ్యానం వాసు

వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : ఏజెన్సీలో గిరిజన చట్టాలను నిరుగారుస్తున్నాం అని చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులకు వత్తాసుపలుకుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నట్లు ఏఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు దబ్బాకట్ల సుమన్ ఆరోపణలు చేయటం సరైంది కాదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం గురువారం గుడిసెల పోరాట స్థలాన్ని సందర్శించి మాట్లాడారు, వాజేడు మండల రెవిన్యూ సరిహద్దులో సర్వే నె 11 లో గిరిజన గిరిజనేతర పేదలు ఇంటి జాగా కోసం గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే పేద ప్రజల పోరాటాన్ని చూసి తట్టుకోలేక సుమన్ ఆరోపణలు చేస్తున్నారు అని ఈ గుడిసెలా పోరాటానికి వాజేడు మండల పరిధిలో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలు మాత్రమే వస్తున్నారు తప్ప వెంకటాపురం, ఏటూరునాగారం మండలాలు రావటం లేదని పోరాటనికి వచ్చే ప్రజలు ఎక్కడి వాళ్ళు అనేది తెలుసుకోకుండ తప్పుడు ప్రచారం చేయటం సరైంది కాదని వారు అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ఆదివాసుల హక్కుల కోసం పనిచేసిన, పోరాడిన ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు ఇప్పటికి ఎక్కుసార్లు ఎమ్మెల్యే సిపిఎం అభ్యర్థులను గెలిపించారాని, ఆదివాసుల హక్కులకోసం 1/70 చట్టాల సవరణలు జరపాలి అని చుసిన ప్రతి సంద



ర్భంలో అడ్డు పడింది సిపిఎం ఎమ్మెల్యే కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు మాత్రమే అని అన్నారు. అవగాహన రాహిత్యంతో మాట్లాడటం సరైంది కాదని సిపిఎం పార్టీ నీ కానీ సిపిఎం చేసే పోరాటాన్ని కానీ విమర్శించే హర్హత సుమన్ కు లేదని అన్నారు. సిపిఎం నాయకులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడ్డట్లు, చట్టాలకు విరుద్ధంగా ఎక్కడైనా భూమి సంపాదించుకున్నట్లు చూపించాలని దుయ్యబట్టారు. సుమన్ నీకు సిపిఎం పార్టీ పట్ల అవగాహనాలేదు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బచ్చల కష్ణబాబు, జెజ్జరీ దామోదరు తోలేం ముత్తయ్య, బచ్చల సౌమ్య, కారం బులక్ష్మి, పాయం కుమారి, జెజ్జరీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఈనెల 28కి వాయిదా

వరంగల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరోమారు మతసామరస్యాన్ని చాటుకుంటూ మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని 28 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు గా ట్రై సిటీ ముస్లిం మత పెద్దలు





నిర్ణయించారు. ఈ నెల 27 వ తేదీన వినాయక నిమర్జ నంతో పాటు ముస్లిం సోదరులు సంబంధించిన మిలాద్-ఉన్-నబి పండుగ కావడంతో ఇరు మతాలకు చెందిన పండుగలు ఒకేరోజు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు వరంగల్ సెం ట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి అధ్వర్యంలో ట్రై సిటీ చెందిన ముస్లిం మత పెద్దలతో ఆత్మీయ సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యా లయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపితో ముస్లిం మత పెద్దలు చర్చించిన అనంతరం. వినాయక నిమర్జనంతో పా టు మిలాద్-ఉన్-నబి పండుగ ఒకే రోజున రావడంతో హిందు, ముస్లిం మతస్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కావద్దనే ఉద్యేశంతో పాటు మత సామరస్యాన్ని కాపాడం తమ వంతు బాధ్యతగా గుర్తించిన ముస్లిం మత పెద్దలు 27వ తేదిన నిర్వహించాల్సిన మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని మరుసటి రోజున అనగా ఈ నెల 28 వ తేదిన మధ్యాహ్నం నుండి నిర్వహిస్తున్నట్లుగా ప్రకటించినట్లుగా సెంట్రల్ డిసిపి తెలియజేసారు. ఈ సందర్భంగా మత సామరస్య పరిరక్షణకై ర్యాలీ వాయిదా వేసుకున్నందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనర్ ముస్లిం మత పెద్దలను అభినందించారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్ గులాం అఫ్జల్ బియబాని (కుష్రాపాషా), మండిబజార్ కు చెందిన జార్ఫాల్ల అబిదీన్, మట్టెవాడ, సుబేదారి ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, షూకూర్తో పాటు, ట్రై సిటికి చెందిన ప్రముఖ మస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా వైద్య శిబిరాలు



వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : మండలంలోని మొర్రవాని గూడెం, భోదాపురం, కొండాపురం మరికాల గ్రామాల్లో వైద్య శిబిరాలు గురువారం నిర్వహించినట్లు ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలు సేకరించినట్లు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించినట్లు వివరించారు. ఈ శిబిరాల్లో ఎదిర పిహెచ్‌సి సిబ్బంది ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు

- చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు అన్న
- ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల



చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు లింగగిరి జిపిల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం మంజుల మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే, బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉండాలని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపుఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, వార్డ్ మెంబర్ కల్పన, సిఏ సుద, సిసి కట్టయ్య, అంగన్వాడి టీచర్లు లక్ష్మీబాయి, దేవమ్మ, విజయ, యాకలక్ష్మి, పూల, సాంబలక్ష్మి, వనిత, రమా, కష్ణవేణి, వినోద, రజిత, ఆశ, విఓ మెంబర్స్ భాగ్య, శారద తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి సన్నిధిలో అన్నదానం



వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : అన్నదానమే మహాదానంగా భావించి పసుపులేటి సూర్యలక్ష్మి వారి కుటుంబ సభ్యులు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమమును గురువారం వాజేడు మండలం, జగన్నాధపురం గ్రామంలో నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, ద్యాని, అఖిల్, నగేష్, తరుణ్, రాకేష్, అనురాగ్, ఆదర్శ్, మనోహర్, బంటి, బన్నీ, అభి, వెంకటేష్, వంశీ, శేషు కుమార్, సహకారంతో కార్యక్రమం నిర్వహించగా అన్నదానమును స్వీకరించిన ప్రజలు సూర్యలక్ష్మి కుటుంబానికి కతజ్ఞతలు తెలియజేశారు

## వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకపోతే బిజెపితో యుద్ధమే

- ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇంచార్జ్ కొంపెల్లి అంబేద్కర్ మాదిగ



బచ్చన్నపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇంచార్జ్ కర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల ఇంచార్జ్ కొంపెల్లి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. బిజెపి అత్యవసర పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరించారు అన్ని సభలలో మాదిగల ఆకాంక్ష అయినటువంటి వర్గీకరణ చేస్తామని హామీలు ఇచ్చినటువంటి బిజెపి నాయకులు ఇప్పుడు ఒత్తిడి తీసుకురాకపోవడం అనేది శోచనీయం కావున వెంటనే వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో కనుక ప్రవేశ పెట్టకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు, ఎంఎస్ పి జనగామ జిల్లా నాయకులు అల్వాల నర్సింగారావు, ఎంఎస్పి మండల నాయకులు నల్ల శ్రీనివాస్, పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య మాదిగ, తుడుం రాజు, అల్వాల అనిల్, పాకాల కుమారస్వామి, అల్వాలస్వామి, బవండ్లపల్లి బాలరాజు, కర్రీ అల్వాల మనేపల్లి భూమయ్య, రాజయ్య, అల్వాల అజయ్, కర్రె బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు దొంతి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : అమీనాబాద్ గ్రామానికి చెందిన అమ్మ రజిత-చిరంజీవి దంపతుల కూతురు అక్షయ నూతన వస్త్ర, ఫలలంకరణ వేడుక కి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచులు సిద్దేన రమేష్ తప్పేట రమేష్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కత్తి కిరణ్ గౌడ్, కిసాన్ సెల్ మండల అద్యక్షులు సంపత్ రెడ్డి, సర్పంచ్ భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, ఉప సర్పంచ్ లింగస్వామి, శంకరం తండా, పత్తి నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, రవి నాయక్, స్వామి, బుర్రి మోహన్, మండల బాస్కర్, దామోదర్ రెడ్డి, బండి దిలీప్, కుమార్, రఘు, అమ్మ ఐలయ్య, వార్డ్ సభ్యులు స్వరూప లింగమూర్తి, వంశీ కష్ణ, రేవతి దామోదర్, చీర అశోక్, లలిత శంకర్, హైమ సుధాకర్, రాణి సారయ్య, కో ఆప్షన్ సభ్యులు దయ్యాల సాంబయ్య, సౌరబ్ సదయ్య, సౌరబ్ రమేష్, బుర్రి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ





వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం 2023-2024 సంవత్సరానికి గాను మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం వాజేడు మండలంలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. కాగా మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల చెరువుల కుంటల రైతులకు 100 శాతం సబ్సిడీతో గల చేప పిల్లలను సర్పంచ్ నరేష్ కుమార్ పంపిణీ చేశారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

- సోమనపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్



టేకుమట్ల, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రామా దేవేందర్ బాపమ్మ రామ దుర్గమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని సోమనపల్లి గ్రామ సర్పంచ్ మహేష్ యాదవ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీయొక్క కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు అందజేశారు.

# కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది హతం..



### ఖలిస్థాన్ ఉగ్రవాది హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ పాత్రపై అనుమానాలు..

న్యూఢిల్లీ: కెనడాలో బుధవారం రాత్రి జరిగిన గ్యాంగ్వార్‌లో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె ప్రత్యర్థులు జరిపిన కాల్పుల్లో మృతి చెందాడు. ఈ హత్యకు పూర్తి బాధ్యత తమదేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

**మాదే బాధ్యత..**


కెనడాలో జరిగిన ముఠా కాల్పుల్లో ఖలిస్థా ఉగ్రావది సుఖ దునెకె హత్యకు గురయ్యాడు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా ఈ హత్య తామే చేయించామని చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గ్యాంగ్‌స్టర్లు గుర్లాల్ బ్రార్, విక్కీ ముద్దుకేరా హత్యలతో సుఖ దునెకెకు సంబంధముందని వాడు మాదకద్రవ్యాలకు బానిసాయి ఫేక్ వీసా మీద కెనడా పారిపోయాడని వాడు చేసిన తప్పులకు శిక్ష పడిందని మా శత్రువులు ఇక్కడే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా బ్రతకరని హెచ్చరించారు.

**లారెన్స్ పాత్రపై అనుమానాలు..**

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ డ్రగ్స్ స్మగ్లింగ్ కేసు ఆరోపణల్లో అహ్మదాబాద్ జైలులో శిక్షను అనుభవిస్తున్నాడు. ప్రముఖ పంజాబీ సింగర్ సిద్ధూ మూస్వాలా హత్య కేసులో కూడా లారెన్స్ బిష్ణోయ్ నిందితుడిగా ఉన్నాడు. సోషల్ మీడియా పోస్టును బట్టి ఈ హత్య వెనుక లారెన్స్ బిష్ణోయ్ హస్తంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు భారత్ కెనడా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ హత్య జరగడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని అక్కడి వారు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం అక్కడి వారికి ట్రావెల్ అడ్వైజరీ మార్గదర్శకాలు చేసి వీసా సేవలను నిలిపివేసింది.

**చిలికి చిలికి..**

భారత్ కెనడా మధ్య సంబంధాలు అంతకంతకు బలహీనపడుతున్నాయి. ఖలిస్థాన్ ఉద్యమం పేరిట ఖలిస్థానీ మద్దతుదారులు ఇందిరా గాంధీ హత్యోదంతాన్ని ర్యాలీగా నిర్వహించి వివాదానికి తెరతీశాయి. ఆనాడు భారత దేశం ఆ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేసినా తేలిగ్గా తీసుకున్న కెనడా తర్వాత జరిగిన హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్ ఏజెంట్లు కారణమంటూ చేసిన వ్యాఖ్యలు తగువుకు ఆజ్యం పోశాయి. ఇంతలోనే మరో ఉగ్రవాది హత్య జరగడంతో కెనడా వీసాలను నిలిపివేసింది.



ఒట్టావా, సెప్టెంబర్ 21 : కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్ర వాది హతమయ్యాడు. కెనడాలోని విన్నిపెగ్ పట్టణంలో రెండు గ్యాంగుల మధ్య చోటుచేసుకున్న గొడవలో ఖలిస్థాన్ ఉగ్రవాది సుఖ్దూల్ సింగ్ హత్యకు గురయ్యాడు. ఇప్పటికే ఖలిస్థాన్ ఉగ్ర వాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య.. భారత్-కెనడా మధ్య సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పుడు మరో ఖలి స్థానీ హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. కెనడాలో జూన్‌లో జరిగిన ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యకు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధం ఉందని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది తమ దేశంలోకి చొరబడటమే అవుతుందని ఆక్షేపించారు. ఈ వాదనను భారతదేశం తిప్పికొట్టింది. కెనడా, ఇండియాలు పరస్పరం దౌత్యవేత్తలను దేశం నుంచి బహిష్కరించాయి. కెనడాలో అత్యధిక సంఖ్యలో సిక్కులు ఉండటంతో ఖలీస్థానీల పట్ల కెనడా ప్రభుత్వం ఎటువంటి చర్యలకు దిగలేకపోవడం, నేతలు బహిరంగంగానే ఖలీస్థానీవాదులకు మద్దతు ప్రకటించడం సంక్లిష్ట పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య విద్యాకార్యకలాపాలపై ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపింది. ఈ మధ్యకాలంలో అమెరికా తరువాత అత్యధిక సంఖ్యలో భారతీయ విద్యార్థులు, ఐటి యువత ఎక్కువగా కెనడాకు వెళ్లుతున్నారు. వీసాల నిబంధనలు సరళీకృతంగా ఉండటంతో కెనడానే కార్యస్థలిగా ఎంచుకుంటున్నారు.

సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె అనే ఖలిస్థాన్ తీవ్రవాది ముఠా తగాదాల్లో హత్యకు గురైనట్లు ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. అసలే కెనడా భారత్ దేశాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యోదంతంపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య విబేధాలను తారాస్థాయికి తీసుకెళ్లాయి. ఆ వివాదం సద్దుమణుగక ముందే మరో ఖలిస్థానీ తీవ్రవాది హత్య కలకలం సృష్టిస్తోంది. సుఖ్దూల్ సింగ్ అలియాస్ సుఖ దునెకె అనే ఖలిస్థాన్ తీవ్రవాది బుధవారం జరిగిన ముఠా తగాదాల్లో హత్యకు గురయ్యాడని విన్నిపెగ్‌లో ప్రత్యర్థి ముఠా జరిపిన దాడిలో సుఖా దుంకెన్ చనిపోయినట్లు ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. పంజాబ్లోని మోగాకు చెందిన సుఖ దునెకె 2017లో నకిలీ పాస్‌పోర్టు సాయంతో కెనడాలో ప్రవేశించి ప్రస్తుతం ఏ కేటగిరీ గ్యాంగ్‌స్టర్‌గా చెలామణి అవుతున్నాడు. కెనడాలోని ఉగ్రవాద సంస్థ ఎన్ఐఏ విడుదల చేసిన 43 మంది ఖలిస్థాన్ తీవ్రవాదుల జాబితాలో సుఖ దునెకె పేరు కూడా ఉంది. అంతేకాదు ఖలిస్తానీ తీవ్రవాది అర్షదీప్ డల్లాకు సుఖ్దూల్ అత్యంత సన్నిహితుడు.

కెనడాలో భారతీయులపై పెరుగుతున్న వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ దృష్ట్యా అక్కడి భారతీయులకు ప్రయాణాలు విషయమై పలు జాగ్రత్తలను సూచించింది భారత్ విదేశాంగ శాఖ. ప్రయాణాలు చేయదలచుకున్న అక్కడి భారతీయులకు పలు మార్గదర్శకాలను సూచించింది భారత ట్రావెల్ అడ్వైజరీ కమిటీ.

### భారత్‌పై కెనడా ప్రధాని తీవ్ర వ్యతిరేకత



భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ ఇటీవలే ట్రూడో తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో భారత్ కెనడా మధ్య దౌత్య యుద్ధానికి దారి తీసింది. అయితే, భారత్ విషయంలో ట్రూడో ముందు నుంచే వ్యతిరేక భావజాలంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఇటీవలే న్యూ ఢిల్లీ వేదికగా జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన ఓ సంఘటన తాజా పరిస్థితులకు బలం చేకూరుస్తోంది. భారత్ నాయకత్వం వహించిన ప్రతిష్ఠాత్మక జీ20 సదస్సు ఈ నెల 910 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ సదస్సుకు హాజరైన ప్రపంచ దేశాధినేతలకు కేంద్రం గొప్ప ఆతిథ్యం ఇచ్చింది. అతిథుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్లోబల్ లీడర్‌కు పూర్తి భద్రతా ప్రొటోకాల్‌లతో ప్రెసిడెన్షియల్ సూట్‌తో కూడిన వీవీఐపీ హోటళ్లలో బస ఏర్పాటు చేసింది. ట్రూడోకు కూడా ఢిల్లీలోని లలిత్ హోటల్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో బస ఏర్పాటు కల్పించింది. అయితే, అందులో ఉండేందుకు కెనడా ప్రధాని నిరాకరించినట్లు కేంద్ర వర్గాలు తాజాగా వెల్లడించాయి. తనకోసం బుక్ చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ట్రూడో బస చేయలేదని తెలిపాయి. బదులుగా భారత్‌లో ఉన్నంత సేపూ ఆయన అదే హోటల్‌లోని ఓ సాధారణ గదిలో బస చేసినట్లు పేర్కొన్నాయి. మరోవైపు జీ20 సమ్మిట్ సందర్భంగా ట్రూడోకు ఎన్నో షాకులు ఎదురయ్యాయి. ముఖ్యంగా సదస్సులో ఆయన వ్యవహార శైలి ముందు నుంచీ అంటీముట్టనట్టే ఉంది. సదస్సు తొలిరోజు రాష్ట్రపతి ఏర్పాటు చేసిన విందుకు కూడా ఆయన హాజరు కాలేదు. దీనికి కారణం చెప్పేందుకు కూడా కెనడా ప్రధానమంత్రి కార్యాలయం నిరాకరించింది. ప్రపంచ దేశాధినేతలు రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించే సమయంలోనూ ట్రూడో ఎవరితోనూ పెద్దగా కలవలేదు. దీంతో ప్రధాని మోదీ ఆయన్ను చేయి పట్టుకొని అక్కడి విశేషాలను వివరించేందుకు ప్రయత్నించినా.. ట్రూడో సున్నితంగా చేయి వెనక్కి తీసుకున్నారు. ఇక జీ20 చివరి రోజు మోదీతో ద్వైపాక్షిత సమావేశం తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. ఈ భేటీలో మోదీ నేరుగా ట్రూడో వద్దే భారత్ వ్యతిరేక శక్తులు కెనడాలో ఆశ్రయం పొందడాన్ని ప్రస్తావించారు. ఇది కెనడాకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు కూడా. ఇక భారత్ పర్యటన ముగించుకొని కెనడా బయలు దేరే చివరి క్షణంలో ట్రూడో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో మరో రెండు రోజులు ట్రూడో సహా ఆ దేశ ప్రతినిధులు ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. వారు తిరిగి కెనడా వెళ్లేందుకు వీలుగా భారత్ తన 'ఎయిర్ ఇండియా వన్' విమానాన్ని వినియోగించుకోవాలని సూచించింది. అయితే, భారత్ సాయాన్ని కెనడా తిరస్కరించింది. చివరికి సుమారు 36 గంటల నిరీక్షణ తర్వాత తిరిగి కెనడా బయలుదేరి వెళ్లారు.

## తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా

న్యూఢిల్లీ: ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా మారిందని ధ్వజమెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రికత్తలు నెలకొన్న వేళ.. కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై గురువారం మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు.. రాజకీయ ప్రేరేపితమేనని దుయ్యబట్టారు. ఇక, భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధ్రువీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ, కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20-25 మంది వ్యక్తులను మన దేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే, అటు వైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు.

**అందుకే వీసా సర్వీసుల నిలిపివేత..**

ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సులేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. భద్రతాపరమైన ఉద్రిక్తతల కారణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయలేకపోతు న్నాయి. అందుకే, అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో (సస్పెన్షన్ ఉత్తర్వులకు ముందు జారీ అయిన వీసాలు) వారు ఎప్పుడైనా ఇండియాకు రావొచ్చు. కానీ, ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు.



**మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా జోక్యం..**

కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే.. భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక, భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తలు జోక్యం చేసుకుంటున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక, మన దేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. కెనడా కూడా మన దౌత్యవేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరుతున్నాం అని బాగ్చి వెల్లడించారు.

ఇక, ట్రూడో ఆరోపణలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన వాటిని తోసిపుచ్చారని తెలిపారు. కెనడాలోని భారత పౌరులకు అడ్వైజరీ జారీ చేశామని, ఎలాంటి సమస్య ఎదురైనా వారు కాన్సులేట్ను సంప్రదించొచ్చని చెప్పారు.



## నారీ శక్తికి వందనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 215మంది సభ్యులు ఆమోదం తెలిపారు. ఇప్పటికే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు. గురువారం మహిళా బిల్లుపై రాజ్యసభలో 10 గంటలకుపైగా చర్చ కొనసాగింది. అయితే నూతన పార్లమెంట్లో ఆమోదం పొంది చారిత్రాత్మక బిల్లు ఇది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ తర్వాత ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై ప్రతిపాదించిన సవరణలన్నీ కూడా రాజ్యసభలో ఉంచారు. లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 2 ఓట్లు వచ్చాయి. ఈ బిల్లులో లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదానిపై ఆమోదం లభించింది. బిల్లును ఆమోదించిన సందర్భంగా, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖర్ ప్రతి ఒక్కరినీ అభినందించారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ రాజ్యాంగ (128వ సవరణ) బిల్లు, 2023ని రాజ్యసభలో



ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బిల్లు మహిళా సాధికారతకు సంబంధించినదని, ఇది చట్టంగా మారిన తర్వాత 543 మంది సభ్యులున్న లోక్‌సభలో ప్రస్తుత మహిళా సభ్యుల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుందని చెప్పారు. అలాగే, అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ కల్పించనున్నారన్నారు.


దీని కింద ఎస్సీ-ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు వస్తాయని తెలిపారు. అందువల్ల జనాభా లెక్కలు, అలాగే డీలిమిటేషన్ ముఖ్యమైనవి. బిల్లు ఆమోదం పొందిన వెంటనే జనాభా లెక్కలు, డీలిమిటేషన్ జరుగుతాయి. ఇది రాజ్యాంగ ప్రక్రియ. మహిళలకు ఏయే సీట్లు రావాలో డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయిస్తుంది. గురువారం రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై సుదీర్ఘ చర్చ జరిగింది.

**ఎంపీలందరికీ కృతజ్ఞతలు: ప్రధాని**

రాజ్యసభలో బిల్లుపై ఓటింగ్‌కు ముందు, ఈ బిల్లు దేశ ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని కలిగిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహిళా సాధికారత, మహిళా శక్తిని పెంపొందించడంలో అన్ని సభ్యులు, రాజకీయ పార్టీలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. కానీ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లు పట్ల సానుకూలంగా ఆలోచించడం మన దేశ మహిళా శక్తికి కొత్త శక్తిని ఇవ్వబోతోంది. సభ్యులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని, అయితే ఏయే సీట్లు ఇవ్వాలో, ఏది ఇవ్వకూడదో సెమీ జ్యుడీషియల్ బాడీ నిర్ణయించదని నడ్డా అన్నారు. దీనికి రెండు విషయాలు ముఖ్యమైనవి. జనాభా లెక్కలు, డీలిమిటేషన్. దీని తరువాత, పబ్లిక్ హియరింగ్ ఉండాలి, ఆపై సీట్లు, సంఖ్యలను నిర్ణయించాలి. అలాగే దానిని ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి**



రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండలిలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు విస్పష్టంగా మద్దతు తెలుపుతోందని ఆయన ప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసనమండలిలో మహిళల రిజర్వేషన్‌ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, మండలిలో సభ్యులు తమ టర్మ్ పూర్తవగానే రిటైర్ అవుతుంటారు. అందువలన రెండేళ్ళకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయని అన్నారు. కాబట్టి రాజ్యసభ, మండళ్ళలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 80, 171లను సవరించాలని ఆయన న్యాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మకమైన బిల్లును ఈరోజున సభలో ప్రవేశపెట్టినందున ప్రతి ఏటా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చర్చించే ధైర్యం మాకుంది..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 : చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా.. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. 'చంద్రయాన్-3' సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజయాలపై కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ గురువారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ.. చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. ''నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.'' అని స్పష్టం చేశారు.

**సరిహద్దు వివాదం.. కొన్ని చోట్ల ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులే: జైశంకర్**

ఇదిలా ఉండగా.. 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్- చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడతలవారీ చర్చలతో సరిహద్దు లోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే, ఇప్పటికీ అయిదారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు. మరోవైపు.. చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తుతూనే ఉన్నాయి. ఈ అంశంపై పార్లమెంటు లో చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి.

# ఆయిల్‌ఫామ్ తోటల సాగుపై రైతులను ఎక్కువగా ప్రోత్సహించాలి

- ఉద్యాన ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై మంత్రి ప్రత్యేక కృషి
- ఈసంవత్సరంలో పదివేల ఐదు వందల ఎకరాల సాగు లక్ష్యం
- రైతులకు పంట సాగులో మెళుకువలు అందించాలి
- యువ రైతులను ప్రోత్సహించాలి



సూర్యాపేట, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): జిల్లాలో అయిల్ ఫామ్మ్ తోటల సాగుకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం మునగాల మండలంలోని మాదారం, గణపవరం అలాగే మునగాలలో సంబంధిత శాఖాధికారులతో కలిసి విస్తృత్తంగా పర్యంటించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం ప్రభుత్వ సబ్సిడీ అంతర పంటల సాగు అంశాలపై రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ అవగాహన కల్పించి ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చొరవతో 5వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా అయిందని తెలుపుతూ ఉద్యన, ఆయిల్ ఫామ్ పంటలపై మరింత మంది రైతులను ప్రోత్సహించి పంట సాగును జిల్లాలో పెంచేలా చూడాలని కోరారు. ఆనంతరం మునగాలలో డ్రమ్ ఫీడర్‌తో 5ఎకరాలలో వరి సాగు చేసిన టి. రాఘవరెడ్డి రైతు పంట పరిశీలించారు. తదుపరి స్థానిక కనక దుర్గా ఫెర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసి యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ-పాస్ ద్వారా రైతులకు అందించే అమ్మకాలను పరిశీలించారు. జిల్లాలో 3466 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకే యూరియా అందించాలని కలెక్టర్‌కు సూచించారు. ఈసమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి శ్రీధర్‌గౌడ్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాల అభివృద్ధి చెందాయని అనాజీపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో రూ. 10 లక్షల వ్యంతో సీసీ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తొమ్మిది సంవత్సరాల ప్రత్యేక రాష్ట్రంలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈకార్యక్రమంలో లక్కపాక వినోద్, అధ్యక్షుడు లక్కపాక నర్సయ్య, సైదులు, జానికి రాములు, పిచ్చయ్య, దేవయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పట్టివేత



సూర్యాపేట, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): సూర్యాపేట-జనగాం రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా 280 బస్తాల 14 టన్నుల ప్రభుత్వ రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్. సైదులు తెలిపారు. రేషన్ బియ్యంను రవాహణా చేస్తున్న గణేష్, అంజిలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు



తిరుమలగిరి, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై బిల్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముదు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈసందర్బంగా ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ దీక్షాలో పాల్గొని మాట్లాడుతూ తీర్మానాలు చేసి, కమిషన్లు వేసి వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామనే బీజేపీ అధికారంలో ఉండి కాలయాపన చేస్తుందని సత్వరమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అదిష్టానం స్పందించి ఈపార్లమెంట్ సమావేశాల్లో బిల్లు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈదీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల ఇంఛార్జి పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు కందుకూరి శ్రీనివాస్‌మాదిగ, కందుకూరి చంద్రయ్య, కందుకూరి సోమేష్, పడిశాల చందు, శ్రీను, అనిల్‌కుమార్, యాదగిరి, నర్సింహ, నరేష్, సోమయ్య, పెద్దాపురం దయాకర్, పడిశాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

తిరుమలగిరి, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): పాస్టర్స్ ఫెలోషిప్ తిరుమలగిరి మండల కమిటీని తుంగతుర్తి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు విపి డానియల్, కార్యదర్శి మందుల బాబురావు సమక్షంలో మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి. జయరాజు, గౌరవ అధ్యక్షులు విపి డానియల్, కార్యదర్శి మందుల బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జాకబ్, ఉపాధ్యాయులు లాజరస్, సామేలు, ప్రధాన కార్యదర్శిగా థామస్, సహాయ కార్యదర్శి ప్రేమ్, సాగర్, కోశాధికారి అబ్రహ్మం, కమిటీ సభ్యులు జాన్‌పాల్‌రవ, రాజు, సోలమన్‌రాజ్, లాజరస్, బాబులను ఎన్నుకున్నారు.

# జడ్పీ వైస్ ఛైర్మన్ గోపగాని మాతృ వియోగం

- ఆనారోగ్యంతో తెల్లవారుజామున స్వర్గస్తులైన గోపగాని మాతృమూర్తి వీరభద్రమ్మ



ఆత్మకూర్(ఎస్), సెప్టెంబర్ 21. (మనం న్యూస్): వయో భారానికి తోడు అనారోగ్యంతో తెల్లవారుజామున స్వర్గస్తులైన సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ మాతృమూర్తి వీరభద్రమ్మ మరణం గోపగాని కుటుంబ సభ్యులకు తీరని లోటని సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోపగాని వెంకటనారాయణగౌడ్ స్వగ్రామం ఆత్మకూర్ మండలం బొప్పారం గ్రామంలో ఆత్మకూర్ మండలం బొప్పారం గ్రామంలో వీరభద్రమ్మ పార్థివ దేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి మంత్రి జగదీష్‌రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆభగవంతుడు వీరభద్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరినారు. వెంకట్‌నారాయణగౌడ్ సోదరుడైన పిర్టియూటీ ఎస్ ఆత్మకూర్ ఎస్ మండలం శాఖ గోపగాని సుధాకర్‌గౌడ్‌తో పాటు మరో నలుగురు సోదరులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉద్యోగాలలో కూమారులు ముందుకు కొనసాగడానికి వీరభద్రమ్మ చేసిన ప్రోత్సహం ఎనలేనిదని అన్నారు. అంత్యక్రియాలు జరిగే వరకు సుమారు రెండు గంటల పాటు బోప్పారంలోనే గడిపిన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అంత్యక్రియలు తంతులో పాల్గొనానరు. బీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నేతలు వీరభద్రమ్మకు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తాం



నాగారం, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తామని తుంగతుర్తి శానసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నాగారంబంగ్లా గ్రామ పంచాయతీలోని రహదారిబంగ్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా నాగారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 260మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఆనంతరం కార్యాక్రమాన్ని ఉద్దేశించి ప్రసగించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, పీడీ కిరణ్‌కుమార్, మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, చిల్లర చంద్రమౌళి, సర్పంచ్ కుంభం కరుణాకర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో గాలి శోభారాణి ఎంపీటీసీ వడ్డె పరుశరాములు, జంపాల శోభారాణి, ఈరేటి స్వప్నఆంజనేయులు, యాదగిరి, వెంకన్న, శ్రీనివాస్, బుక్క అంజయ్య, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీరామఫంక్షన్‌హాల్‌లో 249మంది గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, ఎంపీడీవో ఉమేష్‌చారి, తహసిల్దార్ జక్కి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపిలను నమ్మితే నట్టేట ముంచుతారు

- సంక్రాంతి ముందు వచ్చే గంగిరెద్దుల లాంటివారు
- ఎన్నికల ముందు ఇచ్చే హామీలతో మోసపోవద్దు
- కొత్తరూపాలు..కొత్త మోసాలతో వస్తున్నారు జాగ్రత్త
- దుండిగల్ సభలో ప్రజలకు మంత్రి కెటిఆర్ హెచ్చరిక



హైదరాబాద్, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): ఢిల్లీ, బెంగళూరు నంచి వచ్చి వచ్చే హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు మంత్రి కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్ముకుంటే నమ్మేట మునుగుతారని హెచ్చరించారు. సంక్రాంతికి గంగిరెద్దు వచ్చినట్టుగా ఎన్నికల ముందు ఇష్టమొచ్చినట్టు మాటలు చెప్పే వాళ్లు వస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్ల మాటలకు మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన వారి హామీలను నమ్మొద్దని అన్నారు. దుండిగల్‌లో రెండో విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపిల తీరుపై మండిపడ్డారు. పనితో గెలవలేక.. ఇదివరకు ఏం చేసింర్డో చెప్పలేక.. కొత్త రూపాల్లో వస్తున్నారని.. ఇష్టమొచ్చిన హామీలు ఇస్తున్నారని తెలిపారు. వాళ్లు ఇచ్చి హామీలు నమ్మి మోసపోదామా అని ప్రశ్నించారు. ప్రజలు తొందరపడొద్దని.. ప్రజలు, రైతులపై కేసీఆర్ కంటే ఎక్కువ ప్రేమ ఉన్న నాయకులు భారతదేశంలో ఎవరైనా ఉన్నారా అని ఆలోచించుకోవాలని సూచించారు.వాళ్లు చెప్పినదానికంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు చేయాలని కేసీఆర్‌కు కూడా ఉందని అన్నారు. తప్పకుండా వాళ్లు చెప్పినదానికంటే బ్రహ్మాండగా పేదలను ఆదుకోవాలని కేసీఆర్ ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ఆ విషయాలను తొందరలోనే సీఎం కేసీఆర్ చెబుతారని పేర్కొన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పాటైనప్పటికీ ఈ తొమ్మిదేండ్లలో అభివృద్ధి, సంక్షేమంలో జోడెద్దుల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం ప్రగతి బాటలో ముందుకెళ్తున్నదని అన్నారు. 'ఒకప్పుడు హైదరాబాద్‌లో ఏ బస్తీకి పోయినా మంచి నీళ్ల కోసం లొల్లి కనిపించేదని, ఖైరతాబాద్ జలమండలి ముందు నుంచి వెళ్దామంటే భయంగా ఉండేదన్నారు. ఎప్పుడు చూసినా ఖాళీ బిందెలు, ఖాళీ కుండలు పెట్టి ధర్నాలు చేసేవాళ్లు. కరెంటు గోస చెప్పక్కర్లేదు. అపార్ట్‌మెంట్ కిందకు వెళ్తే డీజిల్ కంపుతో ముక్కులు పగిలిపోయేవి. ఇన్వర్టర్లు, జనరేటర్లు లేకపోతే జ్యూస్ స్టాల్, జిరాక్స్ సెంటర్లు నడుపుకోలేని అవస్థ. గణేశ్ పండగ వచ్చిందంటే వారం రోజులు కర్ఫ్యూ కంపల్సరీ ఉండేవని గుర్తుచేశారు. ఇవాళ ఆ పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని.. మంచినీళ్ల సౌలత్ మంచిగైందని.. రోడ్లు బాగైనయని.. పేదలకు కడుపు నిండా పింఛన్ వస్తున్నదని.. డబుల్ బెడ్రూం ఇండ్లు వస్తున్నాయని తెలిపారు. ఇన్ని పనులు చేసుకుంటూ ముందుకు పోతున్న ఈ ప్రగతి చక్రాలను ఆపేందుకు.. వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల ముందు కొంతమంది వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై మంత్రి కేటీఆర్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. చాయ్ అమ్ముకునేవారు దేశాన్ని మోసం చేయొద్దని వ్యాఖ్యానించారు. ఇళ్ల పట్టా అందుకున్న ఓ మహిళను ఏం చేస్తావని కేటీఆర్ ప్రశ్నించగా.. చాయ్ అమ్ముకుంటానని ఆమె బదులిచ్చారు. ఈ క్రమంలో చాయ్ అమ్ముకునే వాళ్లు దేశాన్ని మోసం చేయొద్దని కేటీఆర్ అన్నారు. ఆయన మాటలతో ఆ మహిళ ఒక్కసారిగా కంగారు పడ్డారు. 'నీ గురించి అనలేదు.. కంగారుపడొద్దు' అని కేటీఆర్ మహిళకు సూచించారు. చాయ్ అమ్మి దేశాన్ని మోసం చేసే వాళ్ల గురించి అన్నానని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



తిరుమలగిరి, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి ఉప్పలయ్య, కొమ్ము పెద్ద ఎల్లయ్య, పాల్వాయి బిక్షం, మైసయ్య, ఎల్లయ్య, నాగయ్య, శ్రీను, అంజయ్య, రామలింగం, నరేష్, లక్ష్మణ్, దయాకర్, సైదులు, ప్రకాష్, శ్రీకాంత్ వారితో పాటు పలువురు నాయకులు టీఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన గొలుసుల వెంకన్న, యాదగిరి, నర్సయ్య, గొలుసుల బుచ్చయ్య వాళ్ల కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి



తిరుమలగిరి, సెప్టెంబర్ 21. (మనం న్యూస్); ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్బంగా తిరుమలగిరి చేనేత సహకార సంఘంలో మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మండల చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య కోసం ఎన్నో రకాల పోరాటల చేసి ఆతర్వాత దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర వహించి ఎన్నో సంఘాలు రూపొందించి తదనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని సైతం రాజనీమా చేసి ఉద్యమానికి నడుము కట్టిన మొట్ట మొదటి నాయకుడు స్వర్గీయ ఆచార్యా కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. వారు చేసిన సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు దుస్సా రామ్మూర్తి, మద్దూరి కృష్ణమూర్తి వంగరి సోమకృష్ణ, ఎనగందుల రవి, అంబాదస్, కోటయ్య, శంకరయ్య, జయరాములు, మల్లయ్య, సిద్ది రాములు, కోట రాములు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

- ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సూచనలు సలహాలు తీసుకోవాలి



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 21. (మనం న్యూస్): ఆయుష్మాన్ భవన కార్యక్రమంలో భాగంగా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరైన జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అత్యవసర సమయంలో 14416 నెంబర్‌ను ఈ ఉచిత ట్రోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆనంతరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. మానసిక రోగులకు అందించే ఉచిత మందులు వారి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు రవి, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 24న కాచిగూడ-యశ్వంత్‌పూర్ 'వందేభారత్' ప్రారంభం



కాచిగూడ, చెన్నై, సెప్టెంబర్ 21 : హైదరాబాద్, బెంగళూరు మధ్య వందేభారత్ రైలు ఈ నెల 24 (ఆదివారం)న ప్రారంభం కానుంది. కాచిగూడ- యశ్వంత్‌పూర్ (బెంగళూర్) మధ్య రాకపోకలు సాగించే ఈ రైలును ఆదివారం మధ్యాహ్నం 12.30కు ప్రధాని నరేంద్రమోదీ దిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ప్రారం భించనున్నారు. కాచిగూడ రైల్వేస్టేషన్ వేదికగా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్రెడ్డి, రైల్వే ఉన్నతాధికారులు పాల్గొంటారు. సోమవారం నుంచి ఈ రైలు కాచిగూడలో ఉదయం 5.30కు బయలుదేరి.. మహబూబ్నగర్, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం స్టేషన్ల మీదుగా మధ్యాహ్నం 2 గంటలకు యశ్వంత్పూర్ చేరుకుంటుంది. తిరిగి 2.45కు యశ్వంత్పూర్లో బయలుదేరి, రాత్రి 11.15కు కాచిగూడ చేరుకుంటుంది. దీంతో సహా ఈ నెల 24న ప్రధాని మోదీ ఒకేసారి 9 వందేభారత్ రైళ్లను వర్చువల్గా ప్రారంభించనున్నారు. వాటిలో విజయవాడ-చెన్నై వందేభారత్ కూడా ఉందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలు విజయవాడలో ప్రారంభమై తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా చెన్నై సెంట్రల్కు చేరుకుంటుంది. గురువారం మినహా మిగిలిన రోజుల్లో నడిచే ఈ రైలు రోజూ ఉదయం విజయవాడలో 5.30కు బయలుదేరి మధ్యాహ్నం 12.10కి చెన్నై చేరుకుంటుంది. తిరిగి చెన్నైలో మధ్యాహ్నం 3.20కి బయలుదేరి విజయవాడకు రాత్రి 10 గంటలకు వస్తుంది.

## ఘనంగా ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు



మంచిర్యాల, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): మాజీ ఎం.ఎల్.సి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 63 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరిపారు. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం పట్టణం లోని ఐ.బి.చౌరస్తాలో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాయి బాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తోల్ల వాగు వృద్ధాశ్రమం లో అన్నదానం కార్యక్రమం పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో జాఫర్ నగర్ లో పుట్టిన రోజు వేడుకలు, రెడ్ క్రాస్‌లో ఐ.బి గెస్ట్ హౌస్ దగ్గర రక్త దాన శిబిరం తదితరపలు కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు లంచ్ బాక్స్‌లను పంచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పుధరి తిరుపతి, టౌన్ ప్రెసిడెంట్ తూముల నరేశ్, మైనారిటీ జిల్లా చెర్మెన్ ఖలిధ్, ఓ.బి.సి. చైర్మన్ ఒడ్డే రాజ మౌళి, పట్టణ మున్సిపల్ కన్సిలర్స్, న్యాయవాది సిరిపురం రాజేష్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## పద్మశాలి సంఘం అధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



రామకృష్ణపూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనం సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం,స్టీరింగ్ కమిటి సభ్యులు బొడ్డుల మల్లేష్, ఆడేపు కృష్ణ,వేముల అశోక్,పినుమల్ల గట్టయ్య, పరికిపండ్ల రాజు, చిదురాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 11 వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె




మెట్ పల్లి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ రహదారి సమీపంలో గురువారం రోజు అంగన్వాడీ కార్యకర్తలు 11వ రోజు నిరవదిక సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంలో పని చేసే ఏ అధికారైన స్వీపర్ నుండి కలెక్టర్ వరకు వారి హోదాకు తగ్గ జీతం పొందుతున్నారన్నారు.తాము మాత్రం చేసిన పనికి జీవన భృతి కోరుకుంటే సెంటర్లను మహిళా సంఘాలకు చెందిన ఆర్పి లకు అప్పజెప్పి అధికారులు మాత్రం తమకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఈ నిరవధిక సమ్మెలో ఏఐటీయూసీ అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి, మెట్ పల్లి అర్బన్ మాధస్తు లక్ష్మి, మాదాస్తు పద్మ, నజీమా, తిరుక్కో వేల శ్రీదేవి, విజయలక్ష్మి, సుమలత, మెట్ పల్లి రూరల్ కోలు సుమలత,దీప, మల్లాపూర్ మండల్ సంధ్యారాణి, రజిత, ఇబ్రహీంపట్నం మండల్ సమీం సుల్తానా, జి లక్ష్మి నర్సు, బోడ ప్రమీల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మ చెరువులో చేప పిల్లల విడుదల

సిర్పూర్ (టి), సెప్టంబర్ 21, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంపద కొరకు వంద శతం సబ్సిడీ పై పంపిణీ చేస్తున్న చేప పిల్లలను జడ్ పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ గురువారం సిర్పూరు నాగమ్మ చెరువులో లక్ష యాభై వేల చేప పిల్లలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సో యాల్ అహ్మద్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఖిజర్ హుస్సేన్, ఎంపీడీవో రాజేశ్వర్ వార్డు సభ్యుడు ఇఫ్ఫత్ హుస్సేన్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ అఖిల్ మత్స్యకారుల మండల అధ్యక్షులుభామినే పోశం, మత్స్యశాఖ అధికారులు .విజయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఆ.మధుకర్, వీర మల్లయ్య, శేఖర్, మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

- మంత్రి గంగుల కమలాకర్




తిమ్మాపూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా భాగం కావాలి, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారనే ఉద్దేశంతోనే స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి గంగుల కమలాకర్,మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమ యి బాల కిషన్ లు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మా పూర్ మండల కేంద్రంలోని ఎల్ఎండి (ఎం.జె.పి.ఎస్) మహాత్మా జ్యోతి బాపులే పాఠశాలలో ఏర్పాటు చేసిన 7వ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని మంత్రి గంగుల కమలాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డా రసమయి బాలకిషన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూకేజీ నుండి పీజీ వరకు విద్యను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో కెసిఆర్ గురుకు లాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించ డం జరుగుతుందని అన్నారు. తాము చదువుకునే రోజుల్లో ఎటువంటి వసతులు ఉండేవి కావని, చదవాలని తపన ఉన్నా చదివించే ప్రభుత్వాలు ఉండేవి కావని అన్నారు. ఆనాడు చదువు అంటే కేవలం ఉన్నత వర్గాల వారికే పరిమితం అనే పరిస్థితి ఉండేదని, బీసీలు కేవలం కుల వృత్తులు చేసుకొని బతకాలని అనే వారని, కానీ నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో బీసీలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని అన్ని వసతులు కల్పించి విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాక ముం దు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 19 పాఠశాలలు మాత్రమే ఉండేవని,నేడు రాష్ట్రంలో కెసిఆర్ ప్రభు త్వం 337 పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఉన్న కళాశాలలో పాటు మరో 33 డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా కలెక్టర్ గోపి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, ఎం.జే.పి.ఎస్ స్కూల్స్ డిప్యూటీ కమిషనర్ తిరుపతి, ఎంపిపి కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, సర్పంచులు జక్కని శ్రీవాణి-రవీందర్, దుంద్ర నీలమ్మ-రాజయ్య, రావుల రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ విమల, నాయ కులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సల్ల రవీందర్, ఉల్లెంగల ఏకానందం, మాతంగి లక్ష్మణ్, నాయిని వెంకట్ రెడ్డిలతో పాటు ఉపాధ్యా యులు, పిఈటిలు, విద్యార్థి నీలు, పాల్గొన్నారు.


## ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ... కార్పొరేటర్ల ఇండ్లలో పనులా..?

- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్
- కలెక్టర్‌కు ఫిర్యాదు



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): నగర పాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వేతనాలు పొందుతూ కార్పొరేటర్ల ఇండ్లలో పనులు చేస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ల ఇండ్లలో పనులు చేస్తోన్న ఉద్యోగులు, కార్మికులను వారికి నిర్దేశించిన విధంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థలో రాజకీయ నాయకులు, కార్పొరేటర్‌ల ఒత్తిడితో అవసరం లేకున్న కూడా టౌన్ ప్లానింగ్, సానిటేషన్, హరిత హారం, ఫిల్టర్ బెడ్, వాటర్ సప్లై, వాటర్ పైప్ లైన్ లీకేజీ, ఎలక్ట్రికల్, ఎస్‌టిపి విభాగాల్లో నిబంధనలకు విరుద్ధంగా అవసరమున్న దానికి మించిన సంఖ్యలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని తెలిపారు. ఇలా నియమించుకున్న వారిలో నుంచి దాదాపుగా 100 నుంచి 120 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బల్దియా నుంచి నెల నెల జీతం తీసుకొంటూ కార్పొరేటర్‌లు, అధికారుల ఇండ్లల్లో ఇంటి పని, వాహనాల డ్రైవర్‌లుగా, కార్పొరేటర్ల ఆఫీసుల్లో, మునిసిపల్ కార్పొరేషన్ అద్దె వాహనాల డ్రైవర్ లుగా, ఇతర ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొంటున్నారని పేర్కొన్నారు. బయట పనులు చేసుకుంటూ ప్రతి రోజూ హజరైనట్లు క్రమం తప్పకుండా అటెండెన్స్‌లు వేసుకొంటున్నారని ఆరోపించారు. ఇఇఎస్ఎల్ కంపెని ఉద్యోగులు చేయాల్సిన పనులు, ఇతర ప్రజా ప్రతినిధుల ఇండ్లల్లో పనులు చేస్తున్న వారికి బల్దియా ఖజానా నుంచి ప్రతి నెల దాదాపుగా 15 లక్షల రూపాయల వరకు వేతనాల రూపంలో చెల్లిస్తున్నారని అబ్దుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. బల్దియా ద్వారా వేతనాలు పొందుతూ ఇతర పనులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి, తక్షణమే నిర్దేశించిన విధులు కేటాయించాలని, లేని పక్షంలో విధుల నుంచి తొలగించాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఎమర్జెన్సీ మెసేజ్‌లతో ఉలిక్కిపడ్డ సెల్‌ఫోన్ వినియోగదారులు




మంచిర్యాల, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): గురువారం మొబైల్ ఫోన్‌లకు వచ్చిన ఎమర్జెన్సీ మెసేజ్‌లను చూసి వినియోగదారులు బెంబేలెత్తారు. ఆ మెసేజ్ స్క్రీన్ మీద ప్రత్యక్షమైన క్షణం కొత్త రకమైన సౌండ్ వెలువడడం, స్క్రీన్‌పై ఎర్ర మార్కుతో కూడిన మెసేజ్ కనిపించడంతో అనేక మంది ఆందోళనకు గురయ్యారు. ఆ మెసేజ్‌ను చూసిన అనేక మంది వినియోగదారులు ఏం చేయాలో పాలుపోక చూస్తూ ఉండి పోయారు. ఆ మెసేజ్ ఉన్నంత సమయంలో పలువురి ఫోన్‌లు ఇతర పనుల కోసం వినియోగంలోకి రాకపోవడంతో ఏం చేయాలో తోచక కనిపించినవారిని అడిగి తెలుసుకున్నారు. అసలే సైబర్ క్రైంలు అధికంగా జరుగుతున్న నేపధ్యంలో ఎవరు పంపించారో, దాన్ని తాకితే ఏమవుతుందో అనే అనుమానంతో దాన్నే చూస్తుండి పోయారు. మెసేజ్‌కు ఎలాంటి రిప్లయి ఇవ్వకపోవడంతో ఒక్కొక్కరికి మూడు, నాలుగు సార్లు అదే మెసేజ్ తిరిగి ప్రత్యక్షమైంది.

దీంతో పలువురు వినియోగదారులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. దాదాపు 12 నుంచి 12:30 గంటల ప్రాంతంలో అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి చోటుచేసుకుంది.

**ఇదీ అసలు విషయం :**

దేశ వ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ పాన్ ఇండియా ఎమర్జెన్సీ మొబైల్ అలర్ట్ ని ప్రయోగాత్మకంగా నిర్వహించింది. దీంతో మనకు మొబైల్ స్క్రీన్లపై ఎమర్జెన్సీ వార్నింగ్ మెసేజ్ ప్రత్యక్షమైంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అనుబంధంతో ఈ టెస్టింగ్ జరిగింది. భవిష్యత్తులో ప్రకృతి విపత్తుల నుండి ప్రజలను అలర్ట్ చేయడానికి ట్రయల్ టెస్ట్ నిర్వహించారంతే.

# దొంగల ముఠా అరెస్టు

- కిలోన్నర గంజాయి, 89 సెల్‌ఫోన్‌లు స్వాధీనం



కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): రద్దీగా ఉండే ప్రాంతాల్లో సెల్ ఫోన్‌లు దొంగిలించడంతో పాటు గంజాయి విక్రయాలకు పాల్పడుతోన్న ముఠాలోని నలుగురు సభ్యులను గురువారం కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఎసిపి మాధవి విలేకరుల సమావేశంలో వారి వివరాలు వెల్లడించారు. ఆమె కథనం మేరకు.. దొంగల ముఠా నగరంలో ప్రవేశించిందన్న సమాచారంతో బస్టాండ్ సమీపంలో మాధవి ఆధ్వర్యంలోఇన్స్‌పెక్టర్ లు లింగమూర్తి, పుల్లయ్య, ఎస్సై మధుకర్, హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్, కానిస్టేబుల్ రాజు, తిరుపతి, వన్‌టౌన్ ఎస్సై ఎం.స్వామి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్టో కారును ఆపి తనిఖీ చేస్తుండగా అందులో ఉన్న నలుగురు యువకుల వద్ద గంజాయి, సెల్‌ఫోన్‌లతో పాటు నగదు లభ్యమైంది. వారి వద్ద నుంచి కిలోన్నర గంజాయి, 89 సెల్ ఫోన్‌లు, 45వేల రూపాయల నగదు, ఆల్టో కారుతో పాటు గొడ్డలిని స్వాధీనపరుచుకున్నారు. అనంతరం వారిని విచారించగా సదరు నిందితులు ఎల్లప్ప, శ్రీను, శివ, మురళిగా తేలింది. వారితో పాటు చిన్నా, లక్ష్మి అనే ఇద్దరు ముఠాగా ఏర్పడి, జనం రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెల్ ఫోన్‌లు దొంగిలించి, ఇతర రాష్ట్రాల్లో విక్రయించి సొమ్ము చేసుకునే వారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో గుట్టుగా అమ్మి సొమ్ము చేసుకోవడం పనిగా పెట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కరీంనగర్, దుబ్బాక, కామారెడ్డి, వేములవాడతో పాటు ఇతర ప్రదేశాల్లో దొంగిలించిన సెల్ ఫోన్‌లతో పాటు గంజాయిని మహారాష్ట్ర లోని నాగపూర్‌లో విక్రయించేందుకు ఆ ముఠాలోని నలుగురు కలిసి కారులో వెళుతుండగా పోలీసులకు చిక్కారు. ఈ నేరానికి సంబంధించి కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి నలుగురిని రిమాండుకు పంపారు. మరో ఇద్దరి నిందితులను కూడా త్వరలోనే పట్టుకుని రిమాండుకు తరలిస్తామని మాధవి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ : ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



హైదరాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్‌బాబు తెలిపారు. గాంధీభవన్లో మేనిఫెస్టో కమిటీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ''13వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అన్నారు. ఇప్పుడు 5వేల పోస్టులకే డీఎస్సీ నోటి ఫికేషన్ ఇవ్వటం దారుణం. అసెంబ్లీలో చెప్పినట్లు 13వేల పోస్టులకు డీ ఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి. ఉపాధ్యాయ అభ్యర్థులను సీఎం కేసీఆర్ మో సం చేశారు. ఎన్నికల ముంగిట ఈ ప్రభుత్వం పోస్టింగ్లు పూర్తి చేస్తుందా? మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 9 ఏళ్లుగా ఈ ప్రభుత్వం డీఎస్సీ వేయలేదు. నిరుద్యోగులను మోసం చేసేందుకే ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారు'' అని శ్రీధర్‌బాబు విమర్శించారు.

## ఆటలు ఆరోగ్యానికి మేలు

- మండల విద్యాధికారి వి. శ్రీనివాస్



జమ్మికుంట, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): ఆటలు మానసికోల్లాసానికే కాక శారీరక ఆరోగ్యానికి ఉపయోగ పడుతాయని, పాఠశాల విద్య సమయంలో విద్యార్థులు ఆటల పై కూడా దృష్టి పెట్టాలని అందుకు వ్యాయమ ఉపాధ్యాయుల కృషి మరువరానిదని జమ్మికుంట మండల విద్యాధికారి వి. శ్రీనివాస్ అన్నారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జమ్మి కుంట మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రెండవ రోజు బాలికలకు ఆటల పోటీలు నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సదానందం, పిఈటిలు, స్గఫ్ కార్యదర్శి ఓ. రేణుక, ప్రేమలత, శేఖర్, సత్యనారాయణ, ఎ.శ్రీను.సుమన్, ఉమ,తిరుమల, రాజేందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి రాజు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వచ్చునూర్ గ్రామానికి చెందిన ఉప్పులేటి రాజు ను డిసి సి జిల్లా అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గురు వారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొరపల్లి రమణా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పులేటి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా నియ మించిన డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ లతో పాటు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటం చేసిన కార్యకరను గుర్తించి తనపై నమ్మకంతో అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానన్నారు. వచ్చే ఎన్నికలలో మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రారంభం



చిగురుమామిడి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): ఎస్.జి.ఎఫ్ క్రీడలను ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అదే విధంగా విద్యార్థులు శారీరకంగా దృఢంగా మారతారని, విద్యార్థుల మధ్య స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు, అదేవిధంగా విద్యా ర్థులు గురువుల పట్ల వినయవిధేయాలతో ఉండాలని, ఉపాధ్యాయులు చెప్పినట్లు క్రమశిక్షణతో నడుచుకుంటే ఉన్నత స్థానాలను చేరుకుంటారని అన్నారు. మండల స్థాయిలో గెలు పొందిన విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయిలలో రాణించాలని తెలి పారు. 14 పాఠశాలల విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి స్థా నిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మయ్య రైతు సమన్వయత సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, తాసిల్దార్ ఈ నరేందర్, ఎంపీడీవో ఎం. నరసయ్య, ఎస్ఐ రాజేష్ ఎంఈఓ, కే.శ్రీనివాస్ రెడ్డి వివిధ పాఠశాల పధానోపాధ్యాయులు మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఈటిలు పాల్గొన్నారు.

# మభ్య పెట్టే మాటలు మాని మా మొర ఆలకించండి

- అంగన్వాడి సమస్యలపై మంత్రి సత్యవతి ఇంటి ముందు ధర్నా
- పెద్ద ఎత్తున కదిలి వచ్చిన అంగన్వాడీలు





మహబూబాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ సమస్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ మభ్యపెట్టే ప్రకటనలను మానుకోవాలని కోరుతూ అంగన్వాడి హెల్పర్స్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటిముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి నాయకులు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు బి అజయ్ జిల్లా కార్యదర్శిలు ఉపేందర్ వేషపల్లి నవీన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కార్యదర్శులు స్నేహ బిందు ఎల్లారీశ్వరిలు మాట్లాడుతూ. మంత్రి సత్యవతి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా కాకుండా మభ్య పెట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఇది వారికి తగదని అన్నారు. సమ్మె చేస్తున్న సంఘాల నాయకులను పిలిపించి మాట్లాడకుండా సమ్మెలో లేని సంఘాలతో మాట్లాడి సమస్య పరిష్కారం అయిందని చెప్పడం శోచనీయమని వారు తెలిపారు. మంత్రి ఇప్పటికైనా చర్చలు జరిపి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని, వారి న్యాయ పరమైన పోరాటానికి ప్రజా మద్దతు వస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐ.సీ.డీ.ఎస్‌లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్ళ, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు వారికి పెరిగిపోతున్నాయన్నారు.తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్ళితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జీ. వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేల ఒత్తిడి చేయడం సరికాదనీ అన్నారు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు: చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభమై 11 రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మెలో లేని సంఘాలను పిలిచి మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం చర్చలు జరిపారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల బ్రతుకులతో ఆడుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు లాంటి ముఖ్యమైన డిమాండ్లు లేవన్నారు. అంగన్వాడీల రిటైర్మెంట్ వయసు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు టీచర్ కు రూ.20000, ఆయాలకు రూ.10,000 నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ ఏఐటీయూసీ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, కందునూరి శ్రీనివాస, దుండు వీరన్న, పోతుగంటి మల్లయ్య, దాసరి మల్లేష్, బెస్త సంపూర్ణ, గుగులో సరోజ, తిరుపతమ్మ, స్వరూప,చిర్రా లక్ష్మీనరసమ్మ, మరియా, ఎల్లమ్మ, బానోతు లలిత సౌమ్య స్వరూప మంగా జ్యోతి, రఫియా, శైలజ, రజియా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : మండల కేంద్రానికి చెందిన ధర్మారపు వీరన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన చిత్ర పటానికి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రాంపాక కిరణ్ పూలమాల వేసి, నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో రాపాక నారాయణ, మల్లేష్, గణేష్,జలగం మల్లేష్, రాంపాక దయాకర్, సందీప్, జలగం రవి, సతీష్, యాకయ్య, సోమయ్య, వెంకన్న, శ్రీను, బాలమణి, ఉమా, సుమలత, పాల్గొన్నారు.

## పర్వతాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : మండలంలోని చిట్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వల్లపు పర్వతాలు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఉపాధ్యక్షులు రంగు మురళి, చిట్యాల గ్రామం పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, నాయకులు తోటకూరి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కాలేరు కరుణాకర్, గద్దల స్వామి, ఆవుల మహేష్, సంతోష్, వినోద్ గౌడ్, వెంకన్న, కుమార్, హరీష్, పరుశరాములు, రాంసింగ్, సతీష్, రామ్ చరణ్ తదితరులు ఉన్నారు.

## 108 రకాలతో వినాయకునికి నైవేద్యం



గార్ల, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): గార్లలో గణేష్ యువసేన అధ్వర్యంలో21వ సంవత్సర గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారంనాడు రాత్రివినాయకునికీ 108 రకాల నైవేద్యాలను చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమమును అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించి నిర్వహకులు చేసిన 108 రకాల వంటకాలను వినాయకునికి నైవేద్యంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గణేష్ యువసేన కమిటీ సభ్యులు విశాల్ జైన్,వతగి ప్రవీణ్,కట్టా.రమేష్,కోదుమూరి రాకేష్, కొండపల్లి క్రిష్ణాతదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం... సేవా పథం

- అవసరార్థులకు చేయూత అందిస్తున్న మాలోతు సునీత రాజేందర్



తొర్రూరు, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): సొంత లాభం కొంతమాని పరుల సేవకై పాటుపడవోయ్... అన్న గురజాడ మాటలే వారికి స్ఫూర్తి మంత్రమయ్యాయి. వారు చేసే వృత్తి వేరైనా ప్రవృత్తి మాత్రం సేవే తొర్రూరు మండల వ్యాప్తంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా వారు క్షణాల్లో వాలిపోతారు. వచ్చిన సాయం అందించి స్వాంతన చేకూరుస్తారు. అకాలంగా కుటుంబ సభ్యున్ని కోల్పోయిన వారికి ఆర్థిక చేయూత అందించడం,పలు ప్రత్యేక సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు, ఆర్థిక సహకారం, వస్త్ర దానం వంటి సామాజిక బాధ్యత గుర్తుచేసే కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.తొర్రూరు మండల శివారు భోజ్య తండా గ్రామ పంచాయతీకి చెందిన మాలోతు సునీత రాజేందర్ సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

### చేపట్టిన కార్యక్రమాలు ఇవే....

- బొజ్జ తండా పంచాయతీ రూ. ఐదు లక్షలతో దుర్గమ్మ గుడి నిర్మాణానికి సహకారం అందించాడు.
- బొజ్జ తండాలో భూక్య తిర్మి మృతి చెందగా రూ.5 ఐదు వేల ఆ ర్థిక సహాయం, క్వింటా బియ్యం అందించాడు.
- వెలికట్ట గ్రామవాసి డి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పరిస్థితిని తెలుసుకున్న సునీత రాజేందర్ ఆ కుటుంబానికి రూ.50 16



సాయం అందించి మానవత్వం చాటుకుంది.
- తండాలో ఏ పండుగైనా, శుభకార్యం జరిగిన సునీత రాజేందర్ చేయూతనందిస్తున్నారు.
- ఆపదలో ఉండి తమను సంప్రదించిన వారికి తోచిన సాయం అందించి వారికి అండగా నిలుస్తున్నారు.
- లంబాడా, గిరిజన సంఘాల ఐక్యతకు కృషి చేస్తూ ఆయా సంఘా ల అభివృద్ధికి హార్ధిక చేయూత అందిస్తున్నారు.
- తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలైన వారికి తగు సహాయం అందించి, నాణ్యమైన వైద్యమందేలా కృషి చేస్తున్నారు.
- పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తె మట్టెలు అందిస్తున్నారు.
- బోజ్యా తండా పంచాయతీ ఎన్నికల్లో మాలోతు సునీత రాజేందర్ కేవలం ఐదు ఓట్ల తేడాతో ఓడిపోయారు. వెలికట్ట ఎంపీటీసీగా సైతం బరిలో నిలిచి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. ప్రజల్లో వారిపై విపరీతమైన అభిమానం ఉంది.

### సేవలోనే సంతృప్తి: మాలోతు సునీత రాజేందర్

సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుంది. మానవసేవయే మాధవసేవ అనే సూత్రాన్ని నేను గట్టిగా నమ్ముతాను. ఎవరు ఆపదలో ఉన్న ఆదుకోవడం మానవ ధర్మం. దాన్ని నేను తూచా తప్పక పాటిస్తాను. భర్త రాజేందర్ స్ఫూర్తితో సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను. నాకు స్థానికులు మంచి సహకారం అందిస్తున్నారు. మునుముందు సైతం ఈ సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తాను.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద జంక్షన్ నుండి ఈదులపూసపల్లి మెయిన్ రోడ్డు వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. అధికారులకు సూచనలు చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని స్థానిక ప్రజలను కోరిన మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వెంటమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డి ఈ ఉపేందర్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ ఏఈ సురేష్, గోగుల రాజు, డోలి లింగుబాబు, డోలి సత్యనారాయణ, శివ కుమార్ తదితరులు ఉన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా అన్నదానం



తొర్రూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): మండల పద్మశాలి సంఘం తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వంగ అమరేందర్ ఆధ్వర్యంలో100 మందికి అన్నదాన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ కోశాధికారి చంద రాజు ఉపాధ్యక్షులు బుధారపు చంద్రమౌళి పెండెం ప్రేమ్ కుమార్ మార్గం ఉపేందర్ కొండ్లె ఉప్పల్ నారాయణ జంజీరాల ఉపేందర్ జిగిజర్ల శ్రీను చిలుక మారి శివరాం కొండ బత్తుల శ్రీనివాస్ చింతకింది మధుకర్ గుండా ప్రభాకర్ గోనె ప్రవీణ్ గుండా శ్రీనివాస్ బాసాని శ్రీనివాస్ కొండ బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిస్తాం



తొర్రూరు, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తొర్రూరు మండలం అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం మహబూబాద్ జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ మొదటి తరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వంగ అమరేందర్ ఆధ్వర్యంలో వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి కులంలో పుట్టడం ఆ కులానికి వన్నె తెచ్చే విధంగా ఆయన దేశంలోని స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించి వివిధ మంత్రి పదవులను ఆయన సమర్ధవంతంగా చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అందరి చేత బాపూజీ అని పిలిపించుకునే అంత స్థాయికి ఎదిగిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన యొక్క ఆశయాలను ఈ తరం యువత ముందుకు తీసుకుపోవాలని అన్నారు అంతే కాకుండా తెలంగాణ మొదటి తరం ఉద్యమకారుడుగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి యువతను మేలుకొలిపాడు తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన తన మంత్రి పదవిని కాళీ గోటుతో సమానమని రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారు కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ నాయకుడిగా పోరాటం చేశాడు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు సమయంలో జలదృశ్యంలోని తన ఇంటిని పార్టీ ఆఫీసుగా చేపట్టి కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు ఈ రాష్ట్రంలో పద్మశాలి కులం వారికి రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారు కాబట్టి వారికి ఎమ్మెల్యేలు ఎంపీల సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చందా రాజు ఉపాధ్యక్షులు బుధవారం చంద్రమౌళి పెండెం ప్రేమ్ కుమార్ మార్గం ఉపేందర్ కొండల ఉప్పల నారాయణ ఉపేందర్ జగిచర్ల శీను చిలక మారి శివరాం కొండ బత్తుల శ్రీనివాస్ చింతకింది మధుకర్ గుండా ప్రభాకర్ గోనె ప్రవీణ్ గుండా శ్రీనివాస్ బాసాని శ్రీనివాస్ కొండబత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే రెడ్యానాయక్‌కు బలం బలగం

- సంక్షేమ పథకాలే బిఆర్‌యస్‌ను గెలిపిస్తాయి
- మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు



దంతాలపల్లి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): దేశంలో ఏక్కడ లేని,ఇవ్వని సంక్షేమ పథకాలను తెలం గాణ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ఇస్తుందని భారత రాష్ట్ర సమితి దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు అన్నారు గురువారం మనం న్యూస్‌తో మాట్లాడుతూ డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యా నాయక్ గెలుపు కాయం అని అన్నారు, డోర్నకల్ ప్రజలే ఆయనకు బలం బలగం అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పతకాలు అందిస్తుందని అన్నారు, దళితులకు దళిత బంధు, గృహాలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు, డబులు బెడ్రూం లు,వికలాంగులకు3 వేల నుండి 4 వేలకు పెన్షన్లు పెంచడం, అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించి, కాళేశ్వరం, ఇరవై నాలుగు గంటల విద్యుత్ ను రైతులకు అందిస్తూ, రైతు బంధు, రైతు బీమా,రుణమాఫీ లాంటి పథకాలు ప్రజలకు అందస్తూ దేశ చరిత్ర లోనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని సగౌరవంగా తెలంగాణా ప్రజలు చెప్పుకోవాలని అన్నారు, రైతు కుటుంబంలో పుట్టి రైతన్నల సాధక బాధకాలు తెలిసి రైతు సంక్షే మమే ధ్యేయం గా ఆయన పనిచేస్తున్నారని అన్నారు, మరల ఈ ఎన్నికల్లో మల్లి వచ్చేది బిఆర్‌యస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కెసి ఆర్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఇన్ని మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నాౌదుకు ప్రజలు బి ఆర్ యస్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.

## గులాబీ తోటలోకి ఎన్నారై సునీల్ రెడ్డి

- పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): గులాబీ పార్టీలోకి ఎన్నారై సునీల్ రెడ్డి చేరారు. గురువారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పాకనాటి సునీల్ రెడ్డిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్‌ఎస్ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు, సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎర్రబెల్లి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ సునీల్ రెడ్డి చేరడం పెద్దవంగర మండలంలో ఎంతో బలం చేకూరిందని అన్నారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బిఆర్ ఎస్‌లో చేరుతున్నామని, వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొర్రూర్ ఎస్‌ఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కిషోర్ రెడ్డి, రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, పాకనాటి ఉపేందర్ రెడ్డి, సోమారెడ్డి, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, జలగం శేఖర్ బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ న్యాయ మహాసభకు రమేష్ కుమార్ మక్కడ్

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 21, (మనంప్రతినిధి) : బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఇంగ్లండ్ మరియు వేల్స్ బార్ కౌన్సిల్, ది లా సొసైటీ ఆఫ్ ఇంగ్లాండ్ అండ్ వేల్స్ మరియు కామన్వెల్త్ లాయర్స్ అసోసియేషన్‌ల సహకారంతో న్యూ ఢిల్లీలో లోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 23, 24 తేదీల్లో జరగనున్న 'ఇంటర్నేషనల్‌లా కాన్ఫరెన్స్'లో పాల్గొనేందుకు ప్రతినిధిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ఎంపికయ్యారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే ఈ మహాసభల్లో భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.వై. చంద్రచూడ్, ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రారంభోత్సవ వేడుకకు గౌరవ అతిథిగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా హాజరవుతారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తారు.ఆయనతోపాటు కేంద్ర కార్మిక, ఉపాధి, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భుపేందర్ యాదవ్ తో పాటు యునైటెడ్ కింగ్డం లార్డ్ ఛాన్సలర్తో పాటు భారతదేశ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా పాల్గొంటారు.భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని బార్ కౌన్సిల్ సభ్యులు, అన్ని జిల్లా బార్ అసోసియేషన్ల అధ్యక్షులు ప్రతినిధులుగా పాల్గొనే ఈ మహాసభలో వివిధ దేశాల న్యాయమూర్తులు, న్యాయవాదులు, అంతర్జాతీయ బార్ నాయకులు, సుప్రీంకోర్టు మరియు భారతదేశంలోని వివిధ హైకోర్టులు, సుప్రీం కోర్ట్, నుండి న్యాయ కోవిదులు కూడా ఈ మహాసభలో పాల్గొంటారు. విదేశాల నుండి ప్రఖ్యాత న్యాయవాద సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.న్యాయ రంగంలో అంతర్జాతీయ సహకారం, న్యాయ నిపుణుల మధ్య అవగాహన మరియు సహకారాన్ని ప్రోత్సహించడం, భౌగోళిక సరిహద్దులు మరియు అధికార వ్యత్యాసాలను అధిగమించడం ఈ సదస్సు యొక్క నినాదం. జస్టిస్ డెలివరీ సిస్టంలో ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం నేపథ్యంలో, ప్రపంచ వ్యాపిత వివాదాల పై ప్రపంచ వ్యాపిత చట్టాలు - అంతర్జాతీయ న్యాయ పరిష్కారాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో న్యాయం మరియు న్యాయ సహాయం పొందడం, 'జస్టిస్ డెలివరీ సిస్టం' పై సోషల్ మీడియా ప్రభావం, అంతర్జాతీయ లావాదేవీలలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం, కృత్రిమ మేధస్సు - న్యాయ వ్యవస్థ, మేధో సంపత్తి హక్కులు, మారుతున్న నేర చట్టాలు, స్థిరమైన న్యాయవాద వృత్తిని నిర్మించడం, న్యాయ నిపుణులు, సంస్థల పాత్రను అభివృద్ధి చేయడం, న్యాయ విద్య భవిష్యత్తు - రాబోయే తరం న్యాయవాదులు, తదితర 10 అంశాలపై ఈ మహాసభ చర్చిస్తుంది.

# ఖమ్మం నగరాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాం

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, సెప్టెంబర్ 21, (మనం బ్యూరో) : ఖమ్మం నగరాన్ని గడిచిన 9 ఎండ్లలో ఊహలకందని విధంగా అభివృద్ధిని చేసి మోడల్ నగరంగా తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలో రూ.2.95 కోట్లతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు మన ఖమ్మం నగరం రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్డిఎఫ్ నిధులు రు.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1.20 లక్షలతో, 14వ డివిజన్లో రూ.85 లక్షలు, నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపంలా ఉండేదని, సరైన రోడ్డు వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, వాటన్నింటిని గమనించి శాసనసభ్యులుగా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్ధితో పని చేసి ఒక రూపుకు తీసుకురావడం జరిగిందని అన్నారు. నేడు మనం చూస్తున్న, అనుభవిస్తున్న అభివృద్ధి ఎన్నో రోజుల కఠోర శ్రమ, కోట్ల రూపాయల నిధులు సమీరణ వల్లే సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం నగరం నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబ సభ్యులు కాబట్టే నా ఇంటిని శుభ్రం చేసిన మాదిరిగా చెత్త సేకరణ, మురుగు తొలగింపు, రోడ్లు, డ్రైన్లు, ప్రతి రోజూ ఇంటింటికీ త్రాగునీరు సరఫర ఇలా అనేక పనులు చేపట్టి అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో నిబద్ధతతో ఉన్నాం. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చెప్పిన అన్ని పనులు చేయడం జరిగిందిని, కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రజల అవసరాలకనుగుణంగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఖమ్మం నగరానికి వచ్చినన్ని నిధులు ఏ మున్సిపల్ కార్పొరేషన్కి రాలేదు. అది కేవలం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ వల్లే సాధ్యమైందని. ఇంకా కావాల్సిన నిధులు కూడా తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డి.ఇ.ధరణి కుమార్, సతీష్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, నాయకులు ఆర్.జె.సి కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్ బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమేశ్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర రైల్వే మంత్రితో ఎంపీ రవిచంద్ర భేటీ

- ఖమ్మం స్టేషన్‌లో పలు రైళ్లు ఆపాలని వినతి



ఖమ్మం, సెప్టెంబర్, 21, (మనం బ్యూరో) : తమిళనాడు, బీహార్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో తమిళనాడు, గయా మాస్ సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన గురువారం పార్లమెంట్ ఆవరణలోని రైల్వే మంత్రి కార్యాలయంలో అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఖమ్మం అతి పురాతన జిల్లా కేంద్రమని చుట్టుపక్కలఉన్న వందలాది గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల్లో తమిళనాడుకు చెందిన వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బీహార్ కు చెందిన వలస కూలీలు, ఇతర కార్మికులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైస్ మిల్లులు, ఇతర పరిశ్రమల్లో పనులు చేస్తున్నారని తెలిపారు. వీరంతా తమ సొంత రాష్ట్రాలకు ఈ రైళ్ల ద్వారా వెళ్లాలంటే విజయవాడ లేదా వరంగల్ వెళ్లాల్సి వస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర నివేదించారు. సమస్య తీవ్రతను గుర్తించి వీలైనంత తొందరగా రెండు రైళ్లకు ఖమ్మం లో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని రవిచంద్ర కోరారు. తక్షణమే నివేదిక తెప్పించుకుని తగిన చర్యలు తీసుకుంటానని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు.

## న్యాయం జరిగే వరకూ నిరాహార దీక్షలు చేస్తాం

- టిఎన్టియుసి అధ్యక్షుడు హరిప్రసాద్



బూర్గంపహాడ్. సెప్టెంబర్ 21, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ, టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో 10 వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐటిసి టిఎన్ టియు ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు 10 వ రోజు రిలే నిరాహార దీక్షలో ముక్కు జీవన్ రెడ్డి, కర్రీ వెంకట్, కె. రాంకిశోర్. ఏ. శ్రీనివాస్ రావు, కుమార్, దీక్షలో కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో గల ఐటిసి కర్మాగారం రికగ్నైజడ్ యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్ మాట్లాడుతూ ఎంతో విజన్ ఉన్న నాయకుడిగా 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవలు అందించిన మహోన్నతమైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వం కక్షపూరిత ధోరణి ని కనబరుస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఓటుతో ఆ పార్టీకి బుద్ధి చెప్తారని తెలుగుదేశం పార్టీ నేతలు ఎప్పుడూ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ఉంటారని గుర్తు చేశారు. అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించుకున్న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన జ్వాలలు ఉవ్వెత్తున కొనసాగుతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భద్రాచలంలో టెంపుల్ అభివృద్ధి గాని కరకట్ట నిర్మాణం గాని ఆనాడు చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యం కలిగి ఉండాలి

- ఫ్రెషర్స్ డే వేడుకల్లో రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శ్రీనివాస్



మణుగూరు, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): జీవితంలో స్థిరపడాలనే సంకల్పంతోపాటు విద్యార్థి దశలోనే అకుంఠిత దీక్షతో భవిష్యత్తు నిర్మాణానికి కష్టపడాలని, దానికి అవసరమైన ప్రణాళికలు డిగ్రీ దశలోనే ఏర్పాటు చేసుకొని దానికి అను గుణంగా పనిచేయాలని ప్రొఫెసర్ వి. శ్రీనివాస్ (రిటైర్డ్) అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన విద్యార్థులను కళాశాలకు పరిచయంచేస్తూ అనేక అంశాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసే ఈ కార్యక్రమం చాలా ఉల్లాసవంతంగా, నిర్మాణాత్మకంగా ఉంటుందని దీని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుంటేనే విజయాలు నమోదు చేయగలరని తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణు గూరు ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాస్ అధ్యక్ష ఉపన్యాసంచేస్తూ గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం అనేక ప్రాంతాలకు వెళ్లి కళాశాల అభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయడం జరుగు తుందని, అందులో భాగంగానే సింగరేణి, లయన్స్ క్లబ్, రోట రీ క్లబ్ వంటి సంస్థలను సైతం అభివృద్ధిలో భాగస్వాములు చేయడం జరుగుతుందని దానిని విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. అనేక సందర్భాల్లో విద్యార్థులు కనబరిచే ప్రతిభ పాటవాలు తాము పడిన కష్టమంతా మర్చిపోయేలా చేస్తాయని అన్నారు. యూనివర్సిటీలో అన్ని విధాల నా అభివృద్ధికి సహకరించిన మా గురువు ప్రొఫెసర్ శ్రీని వాస్ ఈ కార్యక్రమంలో భాగస్వాములు ఇవ్వడం చాలా సంతో షకరమైన విషయమని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపల్ సుదర్శన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్ కుమార్, మహమ్మద్ కరీం, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్ బాబు, పి భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్ శివ కుమార్, నాగిరెడ్డి, జబ్బర్, శిరీష, స్రవంతి మరి యు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు రూ.1450 కోట్ల ఏరియర్స్ విడుదల

- డైరెక్టర్ ఫైనాన్స్ పర్సనల్ ఎన్.బలరాం
- సింగరేణి చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద మొత్తంలో ఒకే దఫా ఎరియర్స్ చెల్లింపు
- సగటున ఒక్కో కార్మికునికి 3 లక్షల 70 వేల రూపాయలు
- అత్యధికంగా 9 లక్షల 91 వేలు పొందిన రామగుండం ఏరియా హెడ్ ఓవర్ మెన్
- దసరా, దీపావళి బోనస్‌లు కూడా ఇలాగే సకాలంలో చెల్లిస్తాం




భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 21, (మనం ప్రతినిధి): సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు బకాయిలు 1,450 కోట్ల రూపాయలను యాజమాన్యం గురువారం మధ్యాహ్నం విడుదల చేసింది. సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశం మేరకు డైరెక్టర్ ఫైనాన్స్ మరియు పర్సనల్ ఎన్.బలరాం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆన్లైన్ ద్వారా 39 వేల మంది కార్మికుల ఖాతాల్లోకి ఈ ఎరియర్స్ ను మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్.బలరాం మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో ఒకే దఫా ఎరియర్స్ మొత్తం చెల్లించడం ఇదే తొలిసారి అన్నారు. తొలుత రెండు దఫాలుగా ఎరియర్స్ చెల్లించాలని భావించినప్పటికీ, సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీధర్ ఆదేశం మేరకు అనుకున్న సమయానికి కన్నా ముందే ఒకేసారిగా ఎరియర్స్ చెల్లింపుకు సన్నాహాలు పూర్తి చేశామన్నారు. 11వ వేజ్ బోర్డు జీతాలను కూడా సింగరేణి సంస్థ కోల్ ఇండియా కన్నా ముందే అమలు జరిపిందని ఆయన గుర్తు చేశారు. 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ కోల్ ఇండియాలోని కొన్ని సబ్సిడరీ కంపెనీలు ఇంకా చెల్లించలేదని, దశలవారీగా చెల్లించడానికి సమాయత్తం అవుతున్నాయని తెలిపారు. కానీ సింగరేణి సంస్థ ఒకేసారిగా ఎరియర్స్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు. కార్మికులకు చెల్లించే ఎరియర్స్‌లో ఇన్ కంటాక్స్, సీఎంపిఎఫ్, పెన్షన్ కు చెల్లించాల్సి ఉన్న సొమ్మును మినహాయించి మిగిలిన మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన 700 కోట్ల రూపాయల లాభాల బోనస్‌ను దసరా పండుగకు ముందుగానే చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, అలాగే దీపావళి బోనస్ గా పేర్కొనే పి.ఎల్.ఆర్ బోనస్ ను కూడా ఆ పండుగకు ముందే చెల్లించడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఎరియర్స్ బోనస్ చెల్లింపుల విషయాల్లో కొందరు అనవసర అపోహాలు కలిగిస్తున్నారనీ, వీటిని కార్మికులు ఎవరు నమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఎవరూ అడగకముందే ఎరియర్స్, బోనసుల చెల్లింపును సింగరేణితన బాధ్యతగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు.పెద్ద మొత్తంలో ఎరియర్స్ పొందిన కార్మికులు ఈ సొమ్మును పొదుపుగా వాడుకోవాలని, కుటుంబ భవిష్యత్తుకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక సంక్షేమానికి సింగరేణి సంస్థ అంకితమై పనిచేస్తుందని ఉద్యోగులు కూడా తమ పని గంటలు సద్విని చేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, ఇదే విధంగా మరిన్ని లాభాలు, సంక్షేమం అందుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో అత్యధిక ఎరియర్స్ పొందిన లచ్చయ్య, (రూ 6.97 లక్షలు) రవి బాబు (రూ.6.81 లక్షలు) సత్యనారాయణ రెడ్డి (6.69లక్షలు) లకు డైరెక్టర్ ఫైనాన్సు అండ్ పా ఎన్.బలరామ్, జిఎం కోఆర్డినేషన్ ఎం.సురేష్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ, ఎన్ వి.రాజశేఖర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.9.91 లక్షలతో సింగరేణి టాపర్ గా సుదర్శన్ రెడ్డి గురువారం నాడు 11 వ వేజ్ బోర్డు ఎరియర్స్ పొందిన వారిలో సింగరేణి టాపర్ గా రూ.9.91 లక్షలు పొందిన రామగుండం ఒకటి ఏరియాకు చెందిన వేముల సుదర్శన్ రెడ్డి నిలిచారు.రెండవ స్థానంలో రూ.9.35 లక్షలతో రామగుండం 2 ఏరియాకి చెందిన ఈ ఇపి ఆపరేటర్ మీర్జా ఉస్మాన్ బేగ్ ఉండగా, మూడో స్థానంలో రూ.9.16 లక్షలతో శ్రీరాంపూర్ ఏరియాలో హెడ్ ఓవర్ మెన్‌గా పనిచేస్తున్న ఆడెపు రాజమల్లు నిలిచారు. అన్ని ఏరియాల్లో అత్యధిక ఎరియర్స్ పొందిన ఉద్యోగులను ఏరియాలో జనరల్ మేనేజర్లు ఘనంగా సన్మానించి చెక్కులని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ఒకేసారి ఎరియర్సు చెల్లించడం పట్ల సింగరేణి ఉద్యోగులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

- కోట్లాది రూపాయల నిధులతో కొత్తగూడెం అభివృద్ధి
- పట్టణ పల్లె ప్రగతితో హరితమయం - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21, (మనం ప్రతినిధి): బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కొత్తగూడెంలో అంతర్భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీలో సుమారు 80 లక్షల రూపాయల నిధులతో ఎమ్మెల్యే వనమా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వనమా శ్రీనగర్ వార్డులలో పర్యటించారు. శ్రీనగర్ గ్రామ పంచాయతీలో పలు వార్డులలో ప్రజలతోపాటు పాదయాత్ర చేసి ప్రజాసమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే వనమా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతితో అటు పట్టణాల్లో ఇటు గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నామని, పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయల నిధులు ఇచ్చారని వాటితో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నానని, అన్ని వర్గాల ప్రజలందరూ, అభివృద్ధికి సహకరించాలని వనమా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ శ్రీమతి భుఖ్యా సోనా, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, సర్పంచ్ పూనం నాగేశ్వరరావు, భూక్య పద్మ, తాటి పద్మ, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, బిఆర్ఎస్ నాయకులు శేషాద్రి వినోద్, కొండలరావు, షఫీ, దరావత్ నాగేశ్వరరావు, రవి, ఆకుల సుధాకర్, పుల్లయ్య, నారాయణరావు, చారి, కొండయ్య, రామారావు, శీను మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): రైతన్నలకు నాణ్యమైన ధరలో ట్రాక్టర్లను సరఫరా చేయడంలో అత్యాధునిక వ్యవసాయానికి అనువైన వ్యవసాయ యంత్రాలను తయారు చేయటంలో మహేంద్ర ట్రాక్టర్ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని వారి సౌజన్యంతో వెంకటరమణ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రైతులకు సర్వీస్ చేయడంలో తనకు తానే సాటి అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని మహేంద్ర ట్రాక్టర్స్ 15వ షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోనే అత్యధిక వ్యవసాయ ఆధారిత ప్రాంతం సత్తుపల్లి నియోజకవర్గమని, జిల్లా వ్యాప్తంగా ఎంత దాన్యం పడుతుందో సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపుగా అంత ధాన్యం పండిస్తున్నారని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించాలని వెంకటరమణ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలలో మహేంద్ర ట్రాక్టర్ షోరుం లు ప్రారంభించిందని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ముందంజలో ఉన్న షోరూం యాజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. వారి యొక్క వ్యాపార అభివృద్ధి దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, రైతు బంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మహీంద్రా ఎండి వికాస్, సర్వీస్ జీఎం అన్వర్, జిఎం హుస్సేన్ చౌదరి టీం మేనేజర్, శ్రీను, మేనేజర్ రంగా, సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకట్, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెదగంటి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




మణుగూరు, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) : మణుగూరు గుట్ట మల్లారం శ్రీ చైతన్య కరికులంలో గురువారం బీ హ్యాపీ బి హెల్దీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు శ్రీ చైతన్య పాఠశాల యోగ ఉపాధ్యాయుడు పిల్లలచే యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సాయి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు తినవలసిన ఆహారాన్ని ఆరోగ్యంగా ఉండవలసిన సూత్రాలని వివరించారు. అందరూ హ్యాపీగా ఆరోగ్యంగా ఉంటేనే చదవగలరని సూచించారు. ప్రతి ఆహారం కలుషితం అవుతుందని దానివల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, యోగ వ్యాయామం లాంటివి ప్రతిరోజు చేస్తేనే ఆరోగ్యంగా ఉండగలరని, ఆరోగ్యంగా ఉంటే ఆనందం దానంతట అదే మన సొంతమవుతుందని పిల్లలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమిక్ డీన్ నరేష సి బ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోపరేటివ్ సొసైటీలో రాజకీయాలకతీతంగా రుణాలు ఇవ్వాలి

- రైతు సంఘం, సిపిఎం మండల కమిటీలు డిమాండ్



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): తిరుమలాయపాలెం కోపరేటివ్ సొసైటీ పరిధిలో కొత్త రుణాలను మంజూరి విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలనికొత్త రుణాలు మంజూరు చేయాలని కోరుతూ గురువారం కోపరేటివ్ సొసైటీ సీఈవో మందడి శ్రీనివాసరెడ్డి కి తెలంగాణ రైతు సంఘం సిపిఎం మండల కమిటీలు వినతి పత్రం అందజేశాయి. అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి బింగి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఎంతో మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సహకార వ్యవస్థలో ఇట్లాంటి జరగటం దారుణమని, అర్హులైన రైతులందరికి రుణాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యాన్ని నివారించి కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో అర్హులైన రైతులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగాటి సురేష్, రైతు సంఘం నాయకులు మద్దిలేని శ్రీనివాస్, వల్లపు కోటయ్య, కొమ్ము వెంకన్న, గోపోజి రవి, బచ్చలకు రాములు, లింగస్వామి, నవీన్, వెంకటేశ్వరరావు,ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం




అశ్వాపురం, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): అశ్వాపురం మండలం ఎస్సీ కాలనీ నందు శ్రీ షిరిడి సాయి నాథుని ఆలయ ధర్మకర్త నలగట్ల సత్యప్రకాష్-జ్యోతి దంపతులు నిర్మించిన ఆలయంలో అడ్వకేట్ రావిలాల రామారావు, జూనియర్ లెక్చరర్ ఇన్ ఫిజిక్స్ రాధానాగిని, వారి సుపుత్రికలు హిరణ్య శ్రీ, సాయి సంవిత, నేహాశ్రీ లచేత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లగట్ల సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతివారం ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న, నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులకు శ్రీ శిరిడి సాయి నాథుని ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి నరసింహారావు, ఇసంపల్లి కృష్ణ, కొమ్ము రాంబాబు, గొల్లపల్లి నరేష్ కుమార్, గద్దల చైతన్య, ఇసంపల్లి లింగన్న, ఇసంపల్లి అశోక్, ఐలపాక వరప్రసాద్, గ్రామస్తులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో రాజ్యమేలుతోన్న నిర్లక్ష్యం

- వ్యాధి నిర్ధారణ పరీక్ష నివేదికల కోసం రోగుల పడిగాపులు
- రిపోర్టుల కోసం వెళ్తే.. కేసుల పేరిట సిబ్బంది బెదిరింపులు
- రిపోర్టులు రాక, వైద్య సేవలందక నానా యాతనలు





నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): పజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని పథకాలు రూపొందించిన క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వం కారణంగా అవి ఆశించిన లక్షాన్ని చేరుకోలేకపోతున్నాయి. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అధునాతన ఆస్పత్రులు, దేశంలో ఎక్కడా లేని విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నా సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకరించిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్దేశించిన మేర సౌకర్యాలందక, అక్కడకు వచ్చిన రోగులు, వారి బంధువులు నానా అవస్థల పాలవుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్య వైఖరి, అధికారుల పర్యవేక్షణా లోపం వల్ల ఇక్కడకు వస్తోన్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునిక హంగులతో ఏడు అంతస్తుల భవనాన్ని



నిర్మించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా 54 రకాల రక్త పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా టీ హబ్ అనే రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధుల ప్రకటనలు నమ్మిన ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందు తాయనే ఆశతో ప్రతిరోజు వేల సంఖ్యలోప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైపు పరుగులు తీస్తున్నారు. అయితే ఎంతో ఆశతో వచ్చిన రోగు లకు కనీసం సకాలంలో రోగ నిర్ధారణ పరీక్షలు చేసి వాటి నివేదికలను కూడా అందించడం లేదు. దీంతో వారందించే రిపోర్టుల కోసం రోగులు, వారి బంధువులు రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి దాపురించింది. నిజానికి ప్రతిరోజు టీ హబ్‌లో ఆధునిక పరికరాలతో ప్రత్యేకంగా రక్త పరీక్షలు సంబంధించి యంత్రాలు ఉన్నప్పటికీ దాని సామర్థ్యం మేరకు రక్త పరీక్షలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కనీస పరీక్షలైన సిబిపి, ఆర్‌బిఎస్, బ్లడ్ యూరియా, సిరం క్రియేటినైన్, ఎల్‌ఎఫ్‌టి, వైడల్ తో పాటు 54 రకాల రక్త పరీక్షలు కేవలం రెండు గంటల్లోనే రోగులకు రిపోర్ట్ లు అందించే యంత్రాలు ఉన్నప్పటికీ సిబ్బంది, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల రోగులకు సకాలంలో రిపోర్టులు అందక పడిగాపులు కాస్తున్నారు. వివిధ వ్యాధుల బారిన పడి ఈ ఆస్పత్రిలో వివిధ రకాల విభాగాల్లో చేరిన రోగులు, వారి బంధువులు రిపోర్డులు అందక, దానికి సంబంధించి వైద్య సలహాలు, సేవలు అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సకాలంలో రిపోర్టులందక వ్యాధి మరింత ముదిరి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాపోతున్నారు. ఆస్పత్రిలో ఇలాంటి పరిస్థితులు నెలకొంటే, రోగులకు అత్యావసర సమయంలో ఎలాంటి చికిత్సలు అందిస్తారని ప్రశ్నిస్తున్నారు. రోగికి సంబంధించిన రక్త పరీక్షల రిపోర్టు ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి గాని వైద్యులకు గాని ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యానికి వస్తున్నారా....? సమయం పడుతుంది మేమేం చేయాలే...? మీ ఒక్కరే రక్త పరీక్షలు ఉన్నాయా..? వేల సంఖ్యలో ఉన్న రోగులకు సంబంధించిన రక్త పరీక్షలు ఉన్నాయని...? మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి.... లేదంటే రక్త పరీక్షలకు సంబంధించిన శాంపుల్స్ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ కాలేదు... అయిన తర్వాత టీ హబ్ కి వెళ్తాయి.... అక్కడ కూడా సమయం పడుతుంది.... నీకు అంత అవసరం ఉంటే రెండు మూడు గంటల తర్వాత ఒకసారి వచ్చి రిపోర్టులు వచ్చినాయో లేదో తెలుసుకొని పో అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారని పలువురు వాపోతున్నారు. రోగులు తీవ్రమైన విష జ్వరాలతో పాటు వాంతులు విరోచనాలతో బాధపడుతూ వివిధ విభాగాలలో బెడ్ పైనే సకాలంలో రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు రాక వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల పరిస్థితిని చూసి ఆందోళన చెందుతూ సంబంధిత సిబ్బందిని ప్రశ్నిస్తే, పోలీసులకు సమాచారం అందించి అరెస్టు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో రోగులతో పాటు రోగి బంధువులు వైద్య సిబ్బంది ఎంత నిర్లక్ష్యం చేసిన ఎలాగైనా మన రోగికి వైద్యం అందాలనే ఉద్దేశంతో బిక్కుబిక్కుమంటూ రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు కిందికి, మీదికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ప్రభుత్వాసుపత్రిలో రాజ్యమేలుతోన్న నిర్లక్ష్య వైఖరిపై కఠిన చర్యలు చేపడుతూ, రోగులకు సకాలం వైద్య సేవలందించేలా చర్యలు చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముత్యాల సునీల్ కుమార్ ఆర్థిక సహాయం



భీంగల్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన తమ్మల మౌనిక గత కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు.ఈ విషయం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి రాగ ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వైద్య ఖర్చుల కొరకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

## తాండూర్ ఆడబిడ్డగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటా

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కల్వ సుజాత



తాండూరు సెప్టెంబర్ 21 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూర్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకే టికెట్ వస్తుందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్వ సుజాత పేర్కొన్నారు. గురువారం తాండూర్ పట్టణ శివారులో గల దుర్గా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్లతో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత సీనియర్ నాయకుడు శ్రీరామ్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని చెప్పారు. తాండూర్ ఆడ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే పోటీలో ఉండేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. తాండూరు అభివృద్ధి కోసమే బిఆర్ఎస్‌లో చేరానని చెప్పిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఏ మేరకు తాండూర్‌ను అభివృద్ధి చేశారు చూపించాలంటూ సవాలు విసిరారు. రోహిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నమ్మక ద్రోహం చేశారని తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీతోపాటు ఓటు వేసిన ప్రజలను సైతం మోసం చేశారని విమర్శించారు, అలాంటి వ్యక్తిని ఈ సారి తాండూర్ ప్రజలు గోరంగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు భీమయ్య, కల్వ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



కోటపల్లి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): మహిళా సం ఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని మహిళా సంఘం ఏపీవో శివయ్య తెలిపారు. గురువారం స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా కోటపల్లి హనుమాన్ మందిర్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలో పలువురు మహిళ లు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను సొంతం చేసుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పలువురికి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ మేనేజర్ సంతోష్, సీసీలు భీమ్లానాయక్, హనుమంత్ రెడ్డి సంజీవ్ కుమార్, గణేష్, సునీత పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీ మహిళ సంఘం



తాండూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్: అంగన్ వాడీలతో చెలగాటం ఆడొద్దని, టీచర్లను, హెల్పర్లను ఆదుకోవాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తాండూరు మండల పరిషత్ కార్యాయలంలో దాదాపు పదిరోజులుగా సమ్మె చేస్తున్న అంగన్ వాడి టీచర్లకు, హెల్పర్లకు సంఘం ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షకూర్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి, ఉపాధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మిలు సమ్మెలో అంగన్ వాడీల తరుపున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ టీచర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు శ్రీనివాస్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, ఆయాలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ప్రదాత



బోధన్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ వర్ధంతి సందర్భంగా బోధన్ తట్టికొట్ పద్మశాలి భవనంలో బాపూజీ స్ఫూర్తిని స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గంగుల దేవిదాస్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేతల ఐక్యతకు పాటుపడి సమాజ హితం కోసం ఆఖరి క్షణం వరకు శ్రమించిన చైతన్య మూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగుల దేవిదాస్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి లోకం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు సురేష్, కౌన్సిలర్ మాసిని వినోద్, గంగుల దినేష్ కుల పెద్దలు సురేష్, గంగుల సంతోష్, మారుతి, సతీష్, భాస్కర్, పండరి, రవీందర్, నిగ్గ సాయిలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో ఒకరి హత్య

- ఇద్దరిపై కేసు నమోదు



ఆర్మూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): అన్నదమ్ముల మధ్య జరిగిన భూ వివాదం హత్యకు దారి తీసింది. నారాయణపేట్ రాజారెడ్డి అనే వ్యక్తిని అతని తమ్ముడు రాజ్ కుమార్, మరదలు స్వప్న కొట్టి చంపినట్లు సిఐ సురేష్ బాబు చెప్పారు. ఆయన కథనం ప్రకారం ఆర్మూర్ పట్టణంలోని హుస్నాబాద్ వీధిలో నారాయణపేట రాజారెడ్డి, రాజ్ కుమార్ అనే అన్నదమ్ములు నివసిస్తున్నారు. వీరిద్దరికీ వ్యవసాయ భూమి విషయంలో తగాదా ఉంది. బుధవారం పొలం వద్ద భూమి విషయంలో ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో తమ్ముడు రాజ్ కుమార్ ఆయన భార్య స్వప్న కలిసి రాజారెడ్డిని కర్రతో తలపై బలంగా కొట్టడంతో రక్తస్రావం అయింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా రాజారెడ్డి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతుడి తమ్ముడు రాజ్ కుమార్, మరదలు స్వప్న పై హత్య నేరం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం ఇద్దరిని అదుపులో తీసుకుంటామన్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం చేయించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అర్హులైన వారికి దళిత బంధు పథకం ఇవ్వాలి



పరిగి, సెప్టెంబర్ 21, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కి మెమరండం అందిస్తున్న సిపిఐ పార్టీ దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి ఎం వెంకటేష్ ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని వారికి ఇల్లు లేని వారికి కూడు గుడ్డ లేని వారికి గ్రామసభలు నిర్వహించి దళితున్ని ఎంపిక చేసుకొని దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సిపి





నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ గురువారం బాల్కొండ, ఆర్మూర్ శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి భీంగల్ పట్టణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల సామాగ్రిని భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటికి అనువైన కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. భీంగల్ లోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, దాని పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ, వాటి పంపిణీకి సరిపడా స్థలం అందుబాటులో ఉందా లేదా అని పరిశీలన చేశారు. రవాణా సౌకర్యం, టాయిలెట్స్ వంటి వసతులు ఉన్నాయా అని స్థానిక అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట మరమ్మతులు, పరిశుభ్రత పనులు చేపట్టి పచ్చదనం పెంపొందించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడతామని సీ.పీ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, అదనపు డీసీపీ జయరాం, ఆర్మూర్ ఏసీపీ జగదీష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్త భవనంలో మున్సిపల్ సిబ్బంది

- అన్ని విభాగాలు సక్రమంగా పని చేయాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- నగర మేయర్ దండు నీతు కిరణ్



నిజామాబాద్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ఆధునిక హక్కులతో నిర్మాణం చేపట్టిన మున్సిపల్ కార్యాలయం కోట్లది రూపాయలతో ఖర్చుతో కూడుకున్న నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ నూతన భవనాన్ని గత మాసంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. పాత మున్సిపల్ భవనం నుంచి కొత్త భవనంలో అడుగుపెట్టిన మున్సిపల్ సిబ్బంది ఆయా అయా విభాగంలోనీ ఉద్యోగస్తులు విభాగం ఏర్పాట్లులో నిమగ్నం అయిపోయారు. దీంతో నగర మేయర్ దండు నీతు కిరణ్ ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో వచ్చే ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది కలుగకుండా సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా నూతన భవనంలో ఉద్యోగస్తులకు కావలసిన సకల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతానని ఆమె మున్సిపల్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్యాలయం సంబంధించిన ఏ ఒక్క పత్రాలు కూడా తూచ తప్పకుండా భద్రపరచాలని, నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తూ ఉంటే మాత్రం తక్షణమే ఉద్యోగ సిబ్బందిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా వచ్చే ప్రజలకు సంక్షేమ ఫలాలు తక్షణమే అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. దీంతోపాటు ఏ విభాగాలు ఎక్కడెక్కడ ఉంటాయో మున్సిపల్ కార్యాలయం వచ్చే ప్రజలకు సున్యాసంగా తెలిసే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఏ ఒక్క చిన్న సమస్య వచ్చినా వెంటనే తన దృష్టి తీసుకురావాలని మున్సిపల్ ఉద్యోగస్తులకు సిబ్బందికి తెలియజేశారు.

# శ్రీరామ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



ఆర్మూర్, సెప్టెంబర్ 21, (మనం న్యూస్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ కాలనీ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుడి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.గణేశుడి విగ్రహ దాతగా అప్పల సంతోష్ రెడ్డి వ్యవహరించారు. ప్రతి ఏటా ఆనవాయితిగా గణేష్ ఉత్సవాలను కాలనీ వాసులు కనుల పండుగగా జరుపుకున్నారు. గణనాథుడి ఉత్సవాలను పురస్కరించుకుని భారీ వినాయక విగ్రహానికి అర్చకులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.వినాయక ఉత్సవాలతో శ్రీరామ కాలనీలో కాలనీవాసులు, తల్లిదండ్రులు పిల్లలతో పండగ వాతావరణం నెలకొంది. మూడో రోజు బుర్రకథ కళాకారులు చవిటే లింగం బృందం వారి ఆటపాటలతో, చలోక్తులతో, హాస్యాస్పదంగా వర్ణిస్తూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, గణనాథుడి విజయం అట్టహాసంగా కొనసాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుర్రకథ కళాకారుల వర్ణనను అభినందించి కాలనీ కమిటీ జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ గౌరవాధ్యక్షులు నారా గౌడ్, మల్లారెడ్డి, బ్రహ్మయ్య, అధ్యక్షుడు బానాజీ రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి కరాటే భోజన్న, కోశాధికారి రఘురాం, కమిటీ సభ్యులు భాస్కర్, చిన్నారెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



- పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయండి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు, 21, మనంన్యూస్ : రీ సర్వే కు సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సజన అదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో రీ సర్వే అంశంపై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మొదటి విడతలో 60 గ్రామాలకు రీసర్వే చేశామని, రెండవ విడతలో 18 గ్రామాలు రీసర్వే చేశామని తెలిపారు. ఇప్పుడు మూడవ విడత కింద 160 గ్రామాలు రీసర్వే చేయాలని లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు.. ప్రణాళికా బద్ధంగా పని చేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రతి రోజు మండల స్థాయి సిబ్బంది అందరూ ఫీల్డ్‌లో ఉన్నారా లేదా అని పరిశీలించడంతో పాటు ఒకవేళ ఎవరైనా సెలవులో ఉంటే వెంటనే ఇంచార్జిలను నియమించి పనులను పూర్తి చేసేలా చూడాలని కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి రోజువారీ లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలోనే కరెక్షన్స్, మ్యుటేషన్స్ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో ఎక్కువ శాతం మార్పులు, చేర్పులకు సవరణ చేయాల్సి వస్తే విఆర్ఓ, విలేజ్ సెక్రెటరీ ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రీ సర్వే పనులకు సంబంధించి సాధించిన పురోగతి తీవ్ర అసంతప్తి కలిగించిందన్నారు. అందుకే గురువారం సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. నిర్దేశించిన గడువు లోపు అన్ని మండలాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేయాలన్నారు. సమావేశానికి హాజరు కాని నందవరం విఆర్ఓ మీద చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రీ సర్వే ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న భూహక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి ఒక రోవర్‌కి ఒక టీమ్ ఉంటే 100 ఎకరాలు, అదే 2 టీమ్స్ ఉంటే 160 ఎకరాలు చేయాలని నిర్దేశించారు. రెండు రోవర్‌లు ఉంటే 200 ఎకరాలు చేయాలని చెప్పడం జరిగిందని కానీ ఎవరూ కూడా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లేదని, ఇప్పటినుండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ పని పూర్తి కాగానే మూడు రోజులలో ఎల్పిఎమ్ జెనరేట్ చేయాలని సంబంధిత సర్వే అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ నందు అప్లోడ్ చేయడం లో తక్కువ పురోగతి సాధించారని, పెండింగ్‌లో ఉన్న లబ్దిదారుల వివరాలను త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ మధుసూధన్ రావు, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, సర్వే ఏడి విజయ సారథి తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఆత్మహత్య



దేవనకొండ సెప్టెంబర్ 21, మనం న్యూస్ : మండల ఫరిధిలోని గుండ్లకొండ మజార గ్రామమైన ఎంకే కొట్టాలకు గ్రామానికి చెందిన జింకల మహబూబ్ బాషా (38) అనే రైతు ఆత్మహత్య చేసుకుని మతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు వివరాలు మేరకు పటేల్ సాహెబ్ కుమారుడు మహబూబ్ భాష గ్రామంలో 9.50 ఎకరాల వ్యవసాయ భూమి సాగు చేస్తున్నాడు. అయితే ఈ యేడాది సకాలంలో వర్షాలు రాక పంటలు పండలేదు.ఈ కారణంగా అప్పులు చేసి తన పొలంలో 4 బోర్లు వేయించారు.అయితే భగవంతుడు కనికరించకపోవడంతో నీళ్ళు పడలేదని అయినా ఏదో ఒక చిన్న ఆశతో ఒక బావి కూడా తవ్వారంట అక్కడ కూడా నీటి జాడ కనిపించకపోవడంతో నిరుత్సాహంతో అప్పులను గుర్తుకుతెచ్చుకున్న రైతు మహబూబ్ భాష గడచిన మూడు రోజుల క్రితం క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అయితే మూడు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మతి చెందడం జరిగిందన్నారు. మతి చెందిన రైతుకు భార్య ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వమే వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## భద్రత ఇవ్వలేని జిపియస్ విధానం మాకు వద్దు

- యుటిఎఫ్



ప్యాపిలి సెప్టెంబర్ 21, మనం న్యూస్ : భద్రత కల్పించలేని గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జి పి యస్) విధానాన్ని కేబినెట్ సమావేశంలో ఆమోదించడము దుర్మార్గమని యుటిఎఫ్ ప్యాపిలి మండల నాయకులు విమర్శించారు.గ్యారంటీ అనేది పేరు లోనే ఉంది తప్ప వాస్తవానికి ఫించను ఇవ్వడంలో లేదని తెలిపారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వారంలోనే సిపియస్ విధానాన్ని రద్దు చేస్తామని ఊరూరా ఊదరగొట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఇప్పుడు జి పి యస్ విధానాన్ని ఆమోదించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగులకు సకాలంలో జీతం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెర లేపిందని దుయ్యబట్టారు.జి పి యస్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం చేసినట్లు వచ్చిన వార్తలను వ్యతిరేకిస్తున్నామని,జి పి యస్ అమలును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.జి పి యస్ విధానం సిపియస్ విధానానికి మరో ప్రతి రూపం తప్ప దీనివల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ఉపయోగం లేదని,పదే పదే ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నా ప్రభుత్వం మొండిగా జిపియస్ అమలు చేయడానికి సిద్ధపడటం అభ్యంతరకరమని అన్నారు. పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని యుటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరయ్యారు.వీరిలో మండల శాఖ అధ్యక్షులు కష్ణా నాయక్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఆర్థిక కార్యదర్శి మధు, మండల కార్యదర్శి రాజన్న, జిల్లా కౌన్సిలర్లు బొజ్జన్న, హరి నారాయణ, లోకేశ్వరి, పాల్, మాబాషా, సాలయ్య, షరీఫ్, నాగ మద్దయ్య, నాగాంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

- రూ. 60 లక్షలతో తాగునీటి, సీసీ రోడ్డు నిర్మాణ పనులు
- సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ వై. గిరిజమ్మ

మంత్రాలయం, సెప్టెంబర్ 21, మనం న్యూస్) : మండలంలోని గ్రామాల ప్రజలు జగనన్న సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. గిరిజమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో మణిమంజరి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు అభివద్ధి వివరాలను సమావేశంలో తెలియజేశారు. అనంతరం ఎంపీపీ వై. గిరిజమ్మ మాట్లాడుతూ, వర్ష కాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి 30వ తేది నుంచి జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముందుగా వైద్యాధికారులు ఇంటింటికీ వచ్చి సర్వే చేసిన తర్వాత జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యాధికారుల ద్వారా వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారన్నారు . కాబట్టి అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కల్లుదేవకుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడమే కాకుండా నెలకు 20 కాన్పులు చేయడం ఎంతో అభినందనీయం. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాగునీటి పైపు లైన్, విధీ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలో సచివాలయ భవనాల నిర్మాణాల్లో భాగంగా 20 భవనలకు గాను 18 భవనాలు నిర్మాణంలో ఉండగా 10 పూర్తి కాగా, 8 ప్రారంభించడం జరిగిందన్నారు . 25 ఆర్బీకే కేంద్రాల్లో 4 పూర్తి కాగా 1 ప్రారంభోత్సవం జరిగింది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు 19 మంజూరు కాగా, 8 నిర్మాణంలో ఉండగా 3 పూర్తి అయ్యాయి. చెట్నేహళ్లి, సూగూరులో అసలు ప్రారంభం కాలేదు.త్వరలోనే పెండింగ్‌లో ఉన్న భవనాల నిర్మాణ పనులను గుత్తేదారులు సకాలంలో నిర్మిస్తే ప్రభుత్వం ఇప్పుడు వారం వారం జరిగిన పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుంది. అంతే కాకుండా ఎన్.ఆర్.జీ.ఎస్. ద్వారా రూ. 60 లక్షలు నిధులు మంజూరు అవుతాయని, అయితే ఆర్డబ్ల్యూఎస్‌కు రూ. 30 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 30 లక్షలు కేటాయించి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి, సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. జగనన్న కాలనీల్లో ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల వివరాలను మా దష్టికి తీసుకుని వస్తే వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. మండలంలో 2535 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టగా అందరికీ సకాలంలో బిల్లులు కూడా రావడం జరిగిందన్నారు. మండలంలోని ఇంటింటికీ రేషన్ పంపిణీలో భాగంగా ఎండీవోలు ఇంటింటికీ వెళ్లి ఖచ్చితంగా సరుకులు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండలంలో 36 రేషన్ షాపులు ఉండగా 19196 రేషన్ కార్డుల ద్వారా 305 కేజీల చక్కెర,2.95 టన్నుల రేషన్ ను పంపిణీ చేయడం జరుగుతుందని. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2.70 లక్షల పని దినాలకు గాను 2.18 లక్షల పని దినాలు పూర్తి. 1508 ఇళ్లకు 90 రోజులు ఉపాధి కల్పించి వేతనాలు కూడా చెల్లించడం పూర్తి అయిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# చట్టం ఎవరికి చుట్టం కాదు

- న్యాయస్థానంలో చంద్రబాబు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి
- తొడలు కొట్టి, మీసాలు తిప్పితే తప్పు ఒప్పయి పోదు
- న్యాయస్థానానికి,చట్టానికి ఎవరిపైనా కక్ష ఉండదు
- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్

కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : చట్టం ఎవరికి చుట్టం కాదు.అని తెలుగుదేశం పార్టీ నేతలు చట్టానికి కట్టుబడి ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ హితవు పలికారు.ఈ మేరకు గురువారం నాడు సుభాష్ చంద్రబోస్ తన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడినట్లు పక్కా ఆధారాలను సి.ఐ.డి పోలీసులు కోర్టుకు సమర్పించినందువల్లే చట్టం ప్రకారం కోర్టు చంద్రబాబుకు జుడీసియల్ రిమాండ్ విధిం చారని బోస్ వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చట్టాలను గౌరవించి న్యాయస్థానంలో న్యాయబద్ధమైన ప్రక్రియను అనుసరిం చకుండా కొందరు తెలుగుదేశం నేతలు అసెం బ్లీలో, బయట తొడలు కొట్టి మీసాలు తిప్పితే చంద్రబాబు చేసిన తప్పులు ఒప్పయి పోవని బోస్ అన్నారు. న్యాయ స్థానానికి చట్టానికి ఎవరి పైనా కక్ష్య ఉండదన్న కనీస జ్ఞానం తెలుగుదే శం పార్టీ నాయకులకు లేకపోవడం వారి అ జ్ఞానానికి నిదర్శనమని సుభాష్ పేర్కొన్నారు. అవినీతిలో భాగస్వా మ్యులైనా ప్రతి ఒక్కరి విషయంలో చట్టం తనపని తను చేసుకుంటూ పోతుందని బోస్ వెల్లడించారు.లోకేష్ కూడా అవినీతికి పాల్పడి తప్పులు చేశాడు కాబట్టే రాష్ట్రం వదిలి పారిపోయి డిల్లీలో దాక్కు న్నాడని బోస్ ఆరోపించాడు. తప్పు చేసిన వాళ్ళు ఎక్కడ దాక్కున్నా చట్టానికి చిక్కక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు అరెస్ట్ పట్ల బాలకష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యేలు అసెంబ్లీలో వ్యవహరిస్తున్న తీరును ప్రజలు హర్షించరని అన్నారు. ముఖ్యమంత్రి వైఎ స్ జగన్ మోహన్ రెడ్డి పైన ప్రభుత్వంపైనా తప్పుడు ఆరోపణలు చేస్తే తెలుగుదేశం నాయకు లను ప్రజలు తరిమి కొడతారని సుభాష్ హెచ్చరించారు.



# ఉద్యమ కార్యచరణను విజయవంతం చేయండి

- ఫ్యాప్టో

కర్నూలు సెప్టెంబర్ 21, మనం న్యూస్ : రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల మంది ఉద్యోగులకు సంబంధించి ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో గల్లి గల్లిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని మేము అధికారంలోకి వచ్చిన ఒక వారంలోపే అమలు చేస్తామని చెప్పి కమిటీలతో కాలయాపన చేసి చివరకు జిపిఎస్ అమలు చేస్తామనీ అందుకు అనుగుణంగా మంత్రి మండలిలో జిపిఎస్ బిల్లుకు ఆమోదం తెలపడానికి నిరసనగా రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం ఉద్యమ కార్యచరణను ప్రకటించిందని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ కే. ప్రకాశ్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.హదయ రాజు,జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ ఎస్ .గోకారి జి తిమ్మప్పలు స్థానిక సలాం ఖాన్ ఎస్టియు భవన్లో జరిగిన ఫ్యాప్టో ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. పాత పెన్షన్ విధానం ఓపిస్ సాధించెంత వరకు పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ ఉద్యమం నకు ఏపిసిపిఎస్ ఇ ఏ వాళ్ళు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు.ఈ ఉద్యమంలో కలసి వచ్చే అన్ని ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘాలను ఆహ్వానిస్తున్నాం అని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఉద్యమ కార్యచరణ : 1).22 .9 .23న ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు కావాలని హాజరుకావాలని, 2) 23 9 23న సాయంత్రం తాలూకా కేంద్రాలలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టాలని, 3).25 .9 .23న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ఉద్యమకార్యాచణను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నుండి యస్. జయ రాజు ఎస్టియు నుండి టీకే జనార్ధన్ ఎపిటిఎఫ్ 1938 నుండి ఎస్. ఇస్మాయిల్, ఐ మరియానందం ఏపీటీఎఫ్ 257 నుండి ఎం రంగన్న,హెచ్ ఎంఎ నుండి వై. నారాయణ, శ్రీనివాస్ యాదవ్ అప్టా నుండి ఆర్ సేవా లాల్ నాయక్ బిటిఏ నుండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం

- ప్రపంచ శాంతి ప్రతిజ్ఞ




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 21. మనంన్యూస్ : సెప్టెంబర్ 21 వ తేదీ ప్రపంచ శాంతి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రావు కళాశాలలో లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు పివి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు ముఖ్యవక్తులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 2001 ఒకటవ సంవత్సరం నుండి ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు సెప్టెంబర్ 21వ తేదీన ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.''వివక్ష ఆపండి- శాంతి స్థాపన చేయండి''( స్టాప్ రేసిజం -బిల్డ్ పీస్) ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరం ప్రపంచ శాంతి దినోత్సవ నినాదంగా ప్రకటించిందని అన్నారు. అనాదికాలం నుండి ఆధునిక కాలం వరకు జాతుల మధ్య ,దేశాల మధ్య యుద్ధాల వల్ల రక్తపాతం జరిగి లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోవడం కుటుంబాలు అనాధలుగా నిలవడం చూస్తున్నామని, ఈ యుద్ధాలు అంతరించి దేశాలు, సమాజాలు,ప్రజలు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం పని చేయవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ప్రజలు స్నేహ సహృద్భావ వాతావరణంలో జీవించాల్సిన అవసరం ఉందని అన్నారు.డాక్టర్.సహదేవుడు మాట్లాడుతూ ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర అద్వితీయమని ,బుద్ధుని నుండి గాంధీ, మదర్ తెరిసా వరకు ప్రపంచంలో శాంతి స్థాపన కోసం విశేష కృషి జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ''ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం పాత్ర'' అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇమ్రాన్, అఖిల్, రేహాన్ లకు నంద్యాల లయన్స్ క్లబ్ బహుమతులు అందజేసింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు ప్రపంచ శాంతి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,కార్యదర్శి సోమేశుల నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు మూసివేయండి



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 21. మనం న్యూస్ : ఈనెల 22వ తేదీ శుక్రవారం నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జోత్సవాన్ని పురస్కరించుకొని శాంతి భద్రతల దష్ట్యా మద్యం దుకాణాలను మూసివేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ పి ఎక్సైజ్ చట్టం, 1968 లోని సెక్షన్ 2001 ప్రకారం పట్టణంలో ఉన్న అన్ని మద్యం రిటైల్ అవుట్‌లెట్‌లు /28 బార్‌లు, ఇతర బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజా శాంతి మరియు ప్రశాంతత పరిరక్షణ కోసం ''గణేష్ విగ్రహాల నిమజ్జనాలు మరియు ఊరేగింపుల'' దష్ట్యా నంద్యాల పట్టణంలో ఈ నెల 22 వతేదీ ఒకరోజు మద్యం దుకాణాలన్నీ మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలు పేర్కొన్నారు.

## గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబును కలిసిన టీఎస్ఎఫ్ నాయకులు



కర్నూలు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ : కర్నూలు నగరంలో గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని గురువారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) జాతీయ అధ్యక్షుడు కె అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శిఎం.విష్ణు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో మంది గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారికి కాలేజ్ హాస్టల్లేకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక గిరిజన బాలికలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి తక్షణమే ప్రభుత్వం గిరిజన బాలికలకు కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేను సిద్ధం.. వారిద్దరూ భారత్‌తో తొలి వన్డే ఆడరు: ఆసీస్ కెప్టెన్ కమిన్స్



మూడు వన్డేల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా ఇప్పటికే భారత్‌కు చేరుకుంది. వరల్ కప్ టోర్నీకి ముందు ఇరు జట్లకు ఇది గొప్ప సాధన కానుంది. భారత్‌తో వన్డే సిరీస్ సందర్భంగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ విలేకరులతో మాట్లాడాడు. తొలి వన్డేకు ఇద్దరు ఆటగాళ్లు అందుబాటులో ఉండటం లేదని.. తన మణికట్టుకు అయిన గాయం పూర్తిగా నయమైనట్లేనని కమిన్స్ తెలిపాడు. తన జట్టు ఆటగాళ్ల ఫామ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''ఇప్పుడు నేను చాలా ఫిట్‌గా ఉన్నా. నా మణికట్టు గాయం పూర్తిగా నయమైంది. వంద శాతం మ్యాచ్ కోసం సిద్ధంగా ఉన్నా. మూడు మ్యాచుల్లోనూ ఆడతానని భావిస్తున్నా. అయితే, మా జట్టులో కొందరు తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండరు. మిచెల్ స్టార్క్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఆడటం లేదు. వరల్ కప్ నాటికి ప్రతి ఒక్కరికీ మ్యాచ్ ఆడే అవకాశం కల్పించడమే మా లక్ష్యం. స్టీవ్ స్మిత్ కూడా సిద్ధంగా ఉన్నాడు. తప్పకుండా శుక్రవారం మ్యాచ్ ఆడతాడు. కామెరూన్ గ్రీన్, స్టొయినిస్, మిచెల్ మార్ష్ పేస్ ఆల్రౌండర్లు ఉండటం వరల్ కప్లోనూ మాకు కలిసొస్తుంది. దక్షిణాఫ్రికాతో సిరీస్లో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన లబుషేన్ వరల్ కప్ జట్టులోనూ స్థానం సంపాదిస్తాడని ఆశిస్తున్నా. సౌతాఫ్రికా పర్యటనలో మార్నస్ లబుషేన్ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు భారత్తో సిరీస్లోనూ మూడు మ్యాచుల్లో అవకాశం ఇస్తాం. వరల్ కప్లో అవకాశం అందిపుచ్చుకోవడానికి ఇదొక అవకాశం. ఈ సిరీస్ విజేతగా నిలవాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగని వరల్ కప్ ముందు ఆటగాళ్లపై ఒత్తిడి పెట్టదల్చుకోలేదు. విభిన్న కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. మిచెల్ మార్ష్ నాయకత్వంలో ఆసీస్ జట్టు దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడింది. అయితే, వన్డేల్లో శుభారంభం దక్కినా చివరికి సిరీస్ను కోల్పోయాం. ఇప్పుడు మాత్రం అలాంటిది పునరావృతం కాకుండా చూస్తాం'' అని కమిన్స్ తెలిపాడు.

## బంగ్లాదేశ్ టెక్నికల్ కన్సల్టెంట్‌గా శ్రీధరన్ శ్రీరామ్..

### వరల్డ్ కప్ నుంచి నోకియా ఔట్!



వన్డే ప్రపంచకప్ సందర్భంగా బంగ్లాదేశ్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. భారత మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్ను తమ జట్టుకు టెక్నికల్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది. గతంలో బంగ్లాకు టీ20 ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం అతడికుంది. ఈ మేరకు బంగ్లా క్రికెట్ బోర్డు ఓ ప్రకటన విడుదల చేసింది. ''శ్రీరామ్‌ను మా జట్టుకు టెక్నికల్ కన్సల్టెంట్‌గా నియమించుకున్నాం. వరల్డ్ కప్‌లో అతడి సేవలను ఉపయోగించుకుంటాం'' అని బంగ్లాదేశ్ బోర్డు డైరెక్టర్ ఖలీద్ మహమ్మద్ వెల్లడించారు. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు కూడా ఆ దేశం శ్రీరామ్‌ను ఇదే పదవిలో నియమించుకుంది.

### దక్షిణాఫ్రికాకు ఎదురు దెబ్బ

వన్డే ప్రపంచ కప్ ముంగిట దక్షిణాఫ్రికా జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టులో కీలక పేసర్లు ఆన్రిచ్ నోకియా, సిసింద మగల గాయాల కారణంగా ప్రపంచకప్నకు దూరమయ్యారు. ఈ మేరకు దక్షిణాఫ్రికా వన్డే టీమ్ ప్రధాన కోచ్ రాబ్ వాల్టెర్ తెలిపారు. వీరిద్దరి స్థానంలో ఆడిల్ పెహ్లుక్వాయో, లీజాద్ విలియమ్స్ను రిప్లేస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ''కీలకమైన పేసర్లు లేకపోవడం మమ్మల్ని తీవ్ర నిరుత్సాహానికి గురి చేస్తోంది. వారిద్దరూ నాణ్యమైన ఫాస్ట్ బౌలర్లు. అయితే, త్వరగా కోలుకుని జట్టులోకి రావాలని కోరుకుంటున్నా. పెహ్లుక్వాయో, లీజాడ్కు అవకాశం కల్పించాం' అని రాబ్ వ్యాఖ్యానించాడు.

# ఆసీస్‌తో మ్యాచ్‌కు అంతా రెడీ.. ఈ సిరీస్ వారికి అగ్ని పరీక్ష!

భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ శుక్రవారం జరగనుంది. అయితే ఈ మ్యాచ్ టీమ్‌ఇండియాలోని కొందరు ఆటగాళ్లకు కీలకం కానుంది.

### అది ఎవరంటే!

ప్రపంచంలో మేటి జట్లలో ఒకటైన ఆస్ట్రేలియాతో.. భారత్ ప్రపంచకప్ కంటే ముందు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ శుక్రవారం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఈ సిరీస్‌లో తొలి రెండు వన్డే మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ సహా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యకు మేనేజ్‌మెంట్ విశ్రాంతినిచ్చింది. దీంతో ఈ మ్యాచ్‌ల్లో జట్టుకు కేఎల్ రాహుల్ నాయకత్వం వహిస్తాడు. అయితే మెగాటోర్నీ కంటే ముందు.. ప్లేయర్ల విషయంలో జట్టు మేనేజ్మెంట్ ఓ అంచనాకు రావడానికి ఈ సిరీస్ ఉపయోగపడనుంది.

### ఛాన్స్ ఎవరికో.. సెప్టెంబర్ 28 వరకు

ప్రపంచకప్ స్క్వాడ్‌లో మార్పులు చేసుకునేందుకు ఐసీసీ వీలు కల్పించింది. ఆయితే ఈ సిరీస్‌కు ఎంపికైన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, బ్యాటర్ తిలక్ వర్మ, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు.. మెగాటోర్నీలో ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్ ఉంది. ఎలాగంటే శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ గాయాల నుంచి ఇంకా కోలుకున్నట్లు లేరు. కానీ వీరిద్దరూ ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఉన్నారు. ఒకవేళ వీరు సెప్టెంబర్ 28 లోపు పూర్తి స్థాయిలో గాయం నుంచి కోలుకోకపోతే.. వరల్ కప్కు దాదాపు దూరమైనట్లే. దీంతో ప్రతిభ ఆధారంగా ఈ ముగ్గురిలో మేనేజ్‌మెంట్ ఎవరో ఇద్దరి వైపు మొగ్గు చూపవచ్చు.







తుదిజట్టు ఎలా ఉండనుంది.. ఆసీస్‌తో మొదటి మ్యాచ్‌లో ఎవరిని బరిలోకి దింపాలన్నది మేనేజ్‌మెంట్ సవాలే. ఆసియా క్రీడల్లో భారత్‌కు కెప్టెన్‌గా ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ కూడా ఈ సిరీస్కు ఎంపికయ్యాడు. కానీ రుతురాజ్ తుది జట్టులో ఉండేందుకు తక్కువ ఛాన్స్ ఉంది. అయినప్పటికీ జట్టుతోపాటు ఉండటం వల్ల.. అతడికి ఈ అనుభవం ఆసియా గేమ్స్లో ఉపయోగపడవచ్చు. ఇక శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలున్నాయి. వన్ డౌన్‌లో కెప్టెన్ రాహుల్ వచ్చినా.. నాలుగో స్థానంలో అయ్యర్ లేదా తిలక్ ఆడవచ్చు. సూర్యకుమార్ యాదవ్ ఎప్పటిలాగే మిడిలార్డర్‌లోనే ఉండనున్నాడు. ముగ్గురు స్పిన్నర్లు కావాలనుకుంటే.. జడేజా, సుందర్, అశ్విన్ ఉంటారు. ఇక పేస్ విభాగాన్ని బుమ్రా, సిరాజ్, షమీ చూసుకుంటారు.

మ్యాచ్ ఎప్పుడు.. ఎక్కడ? సెప్టెంబర్ 22 శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు భారత్-ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే ప్రారంభం కానుంది. ఈ పోరుకు మొహాలీ స్టేడియం వేదికకానుంది. ఇక స్పోర్ట్స్ 18 ఛానల్‌తోపాటు జియో సినిమా ఓటీటీలో లైవ్ చూడొచ్చు.

### తుది జట్టు (అంచనా) :

భారత్.. కేఎల్ రాహుల్ (కెప్టెన్), శుభ్మన్ గిల్, ఇషాన్ కిషన్, శ్రేయస్/తిలక్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, వాషింగ్టన్ సుందర్, బుమ్రా, సిరాజ్, షమీ/శార్దూల్.

## శుభ్‌మన్ గిల్ తదుపరి కోహ్లీ కావాలనుకుంటున్నాడు..

- ప్రపంచకప్‌లో దంచికొడతాడు



ప్రస్తుతం భారత క్రికెట్లో ప్రతిభావంతులైన యువ క్రికెటర్ల జాబితాలో శుభ్మన్ గిల్ ముందువరుసలో ఉంటాడనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఈ 24ఏళ్ల కుర్రాడు కొంతకాలంగా నిలకడగా ఆడుతున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్లో టాప్ స్కోరర్గా నిలిచిన గిల్.. ఇటీవల ముగిసిన ఆసియా కప్లో 75.50 సగటుతో 302 పరుగులు చేశాడు. మరో రెండు, మూడేళ్లలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైరయ్యే అవకాశం ఉంది. దీంతో టీమ్‌ఇండియా భవిష్యత్ స్టార్గా ఎదుగుతున్న గిల్ గురించి భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శుభ్మన్ గిల్ తదుపరి విరాట్ కోహ్లీ కావాలనుకుంటున్నాడని అభిప్రాయపడ్డాడు. రాబోయే వన్డే ప్రపంచకప్‌లో అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లలో గిల్ కూడా ఉంటాడని పేర్కొన్నాడు. ''గిల్ గత ఏడాదిన్నరగా నిలకడగా ఆడుతున్నాడు. మధ్యలో వెస్టిండీస్ టూర్లో కాస్త ఇబ్బందిపడ్డాడు. కానీ, ఆసియా కప్తో తిరిగి ఫామ్ అందుకుని మంచి స్కోర్లు చేశాడు. అతను సానుకూలంగా కనిపిస్తున్నాడు. ఫుట్వర్క్ కూడా బాగుంది. సునాయాసంగా 50, 100 పరుగులు చేస్తున్నాడు. రానున్న వన్డే ప్రపంచకప్లో అతి ముఖ్యమైన ఆటగాళ్లలో శుభ్మన్ గిల్ కూడా ఉంటాడు. అతను స్టార్ ఆటగాడిగా ఎదగాలని, తదుపరి విరాట్ కోహ్లీ కావాలనుకుంటున్నాడని నాకు తెలుసు. ఇప్పటికే అలాంటి వాతావరణం ఏర్పడింది. ప్రపంచకప్ తర్వాత మనం తరచూ అతని గురించే మాట్లాడుకుంటాం. అతని హ్యాండ్ పవర్ బలంగా ఉంది. ఆ బలాన్ని ఉపయోగించి బలమైన షాట్లు ఆడతాడు. అతనికి ఎక్కడ బౌలింగ్ వేయాలో స్పిన్నర్లకు తెలియదు. ఫాస్ట్ బౌలర్లు బంతిని స్వింగ్ చేయకపోతే నేరుగా లేదా ఫ్లిక్తో వాటిని బాగా ఆడగలడు. గిల్ దూకుడు ఇక్కడితో ఆగదు. 2019 ప్రపంచకప్లో రోహిత్ శర్మ దంచికొట్టాడు. గిల్ ఈ ప్రపంచకప్లో రోహిత్ మాదిరిగానే రాణిస్తాడు. అతను ఓపెనర్ కావడంతో 50 ఓవర్లు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం దొరికింది. అతడికున్న అడ్వాంటేజ్ ఇదే'' అని సురేశ్ రైనా జియో సినిమాతో అన్నాడు. గిల్ సెప్టెంబరు 22 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్పై దృష్టిపెట్టాడు. అక్టోబర్ 5 నుంచి వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది.

ప్రముఖ నటి త్రిష సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విటర్)లో పెట్టిన తాజా పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. పరోక్షంగా సమాధానం ఇవ్వడంతో ఏం జరిగిందన్న సందేహం నెటిజన్లలో నెలకొంది. ''డియర్.. నువ్వేంటో, నీ టీమ్ ఏంటో నీకు తెలుసు'. రూమర్స్ ఆపండి'' అని ఆమె పోస్టో పేర్కొన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఓ నిర్మాతను త్రిష పెళ్లి చేసుకోనున్నారంటూ ఇటీవల వార్తలు చక్కర్లు కొట్టాయి. సోషల్ మీడియాలో సంబంధిత పోస్టు వైరల్‌గా మారాయి. ఇవి త్రిష దృష్టికి వెళ్లగా ఆమె స్పందించారని కొందరు అభిమానులు అభిప్రాయపడగా.. సినిమాల విషయంలో తనకు వ్యతిరేకంగా వ్యహరిస్తున్న పీఆర్ టీమ్ గురించి ఇలా పరోక్షంగా పోస్ట్ పెట్టారంటూ కోలీవుడ్ మీడియా పేర్కొంది. ఎవరినుద్దేశించి ఆ కామెంట్ చేశారో త్రిషకే తెలియాలని పలువురు నెటిజన్లు అన్నారు. త్రిష పెళ్లి విషయంలో రూమర్స్ రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో పలుమార్లు ఆమె వివాహం గురించి ఊహాగానాలు వచ్చాయి. ఓ సందర్భంలో వాటిపై స్పందిస్తూ.. అవన్నీ వదంతులంటూ ఖండించారు. ఫోకస్ అంతా సినీ కెర్పీనే ఉందని, ఒకవేళ వివాహబంధంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకుంటే తప్పకుండా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తామని త్రిష తెలిపారు. కెరీర్ ప్రారంభించి 20 ఏళ్లుపైగానే అవుతున్నా ఇప్పటికీ హీరోయిన్‌గా కొనసాగుతూ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు త్రిష. 'పొన్నియిన్ సెల్వన్ 2'తో ఇటీవల ప్రేక్షకులను పలకరించిన ఆమె త్వరలో 'లియో'తో సందడి చేయనున్నారు. విజయ్ హీరోగా దర్శకుడు లోకేశ్ కనగరాజ్ రూపొందిస్తున్న ఈ చిత్రం అక్టోబరు 19న విడుదల కానుంది. తాను ప్రధాన పాత్రలో నటించిన 'ది రోడ్' రిలీజ్‌కు రెడీ అవుతోంది. మరోవైపు, 'రామ్: పార్ట్ 1'లో మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ సరసన త్రిష నటిస్తున్నారు. 'ఐడెంటిటీ', మరో రెండు తమిళ సినిమాలు ఆమె ఖాతాలో ఉన్నాయి.




చర్చనీయాంశంగా త్రిష పోస్ట్.. పెళ్లి వార్తల గురించేనా..?

## సాయి పల్లవి పెళ్లిపై రూమర్స్.. ఆ డైరెక్టర్ క్లారిటీ!




నటి సాయిపల్లవి పెళ్లిపై తాజాగా నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేశాయి. ఆమె ఓ దర్శకుడితో ఉన్న ఫొటోను షేర్ చేసి కొందరు నెటిజన్లు ఈ రూమర్స్‌ను ట్రెండ్ చేశారు. అయితే వీటిపై 'విరాటపర్వం' దర్శకుడు వేణు ఊడుగుల క్లారిటీ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల పెళ్లిపై అనేక రూమర్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కోలీవుడ్ నటి సాయి పల్లవికి తమిళ దర్శకుడికి వివాహం అంటూ కొందరు నెటిజన్లు ప్రచారం చేయడం ప్రారంభించారు. అయితే, ఆ వార్తలో ఎటువంటి వాస్తవం లేదని క్లారిటీ వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే ?

### ఆ ఒక్క ఫొటో వల్ల..



తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో కలిసి సాయి పల్లవి 'SK 21' అనే సినిమాలో కనిపించ నున్నారు. దీనికి రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించనున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. అందులో భాగంగా చిత్ర బృందంతో పాటు సాయిపల్లవి, దర్శకుడు కూడా మెడలో దండలు వేసుకుని ఫొటోలు దిగారు. అయితే ఈ ఫొటోను కొందరు నెటిజన్లు సగం వరకు క్రాప్ చేసి.. ఆమె పెళ్లి అంటూ నెట్టింట రూమర్స్ సృష్టించారు. దీంతో ఓవర్‌నైట్‌లో ఈ విషయం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యింది. అయితే ఇదే విషయంపై 'విరాటపర్వం' దర్శకుడు వేణు ఊడుగుల తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఆ ఫొటోను సినిమా ప్రారంభం సందర్భంగా తీయించు కున్నట్లు తెలుపుతూ ఓ పోస్ట్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో సాయి పల్లవి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇటువంటి ఫేక్ న్యూస్‌ను ట్రెండ్ చేసేవాళ్ల పని పట్టాలంటూ నెట్టింట కామెంట్లు పెడుతున్నారు.

మనం సినిమా
manamcinema

## కొత్త పార్లమెంట్‌లో మెరిసిన తమన్నా..

### 'మహిళా బిల్లు'పై హర్షం



సినీనటి తమన్నా నూతన పార్లమెంట్ భవనాన్ని గురువారం సందర్శించారు. తనకు అందిన ఆహ్వానం మేరకు పార్లమెంట్ కొత్త భవనానికి విచ్చేసిన ఈ 'జైలర్' నటి.. ఎర్ర రంగు చీరలో మెరిశారు. ఆమె పార్లమెంట్ భవనం వద్దకు చేరుకోగానే అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఆమెను పలకరించారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిలు లోక్‌సభలో ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన మోదీ సర్కార్పై ప్రశంసలు కురిపించారు. తాజా రిజర్వేషన్ల బిల్లుతో మహిళలకు మరింత సాధికారత లభిస్తుందని.. ఈ బిల్లు సామాన్యులు సైతం రాజకీయాల్లో చేరేలా స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్యానించారు. తమన్నాతో పాటు మరో నటి దివ్యా దత్తా కూడా ఉన్నారు. మరోవైపు, నూతన పార్లమెంట్ భవనంలో సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత మంగళవారం బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రత్యేక సెషన్కు హాజరైన విషయం తెలిసిందే. అలాగే, సినీతారలు షెహ్నాజ్ గిల్, భూమి పెడ్నేకర్ నిన్న పార్లమెంట్ భవనం వద్దకు విచ్చేసి కేంద్రం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రశంసలు కురిపించారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.